www.bharathasakthi.com

# భారత్ శక్తి

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

| సంపుటి : 21 | సంచిక : 13 | హైదరాబాద్ | బుధవారం,జూన్ 17 , 2026 | పేజీలు : 12 | వెల : 1.00 |
|---|---|---|---|---|---|

## సువేందు అధికారిపై మమత న్యాయపోరాటం..



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి న్యాయపోరాటానికి దిగారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గ ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆమె మంగళవారం కలకత్తా హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను ధృవీకరించేందుకు మమత స్వయంగా హైకోర్టు రిజిస్ట్రీకి హాజరైనట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గంలో బీజేపీ నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు


2లో..

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు..




ఫ్రాన్స్‌లోని ఇవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కీలకమైన 'ఔట్‌రీచ్ సెషన్'లో భాగంగా ఆయన ప్రపంచ నేతలతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పరం కరచాలనం చేసుకుని, ప్రత్యేకంగా చర్చించుకోవడం విశేషం. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుపై త్వరలోనే అమెరికా మళ్లీ ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఇటీవలే కుదిరిన ఒప్పందం కారణంగా హర్మూజ్ జలసంధి గుండా చమురు సరఫరా సులభతరమైందని, ఇది రష్యాపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తుందని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో మాస్కోపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేందుకు జీ7 దేశాలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సాధారణంగా జీ7 సభ్య దేశాలు, తాము ఆహ్వానించిన ఇతర దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ఔట్‌రీచ్ సెషన్‌ను నిర్వహిస్తాయి.

## చదువులమ్మ ఒడిలో 'కార్పొరేట్' కసాయి కత్తి!



- కుల వ్యవస్థ, సామాజిక అసమానతలకు విరుగుడు 'సమాన విద్యే'..
- కొఠారి కమిషన్ అడుగుజాడల్లోనే తెలంగాణ విద్యా వ్యవస్థకు పునర్వైభవం!
- విద్యాశాఖ సెక్రటరీ, విద్యాశాఖ మంత్రి సీ.ఎం రేవంత్ రెడ్డి దృష్టిసారించాలి..!

అక్షరం అంగడి సరుకై, ర్యాంకుల ఫ్యాక్టరీల్లో మన పిల్లల బాల్యం బలైపోతుంటే ఇంకా ఎంతకాలం ఈ కార్పొరేట్ 'ఫీజుల కసాయిల'కు రక్తాన్ని ధారబోస్తారు తల్లిదండ్రులారా? ఏటా బడ్జెట్‌లో విద్యకు నామమాత్రపు చిల్లర విసురుతూ, ప్రైవేటు దోపిడీకి ఎర్రగాచేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పాలకులకు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే విద్యాశాఖ అధికారులకు సిగ్గుచేటు! కొఠారి కమిషన్ చెప్పిన 'సమాన విద్య'ను అటకెక్కించి, 'డబ్బున్నోడికో చదువు.. లేనోడికో చదువు' అంటూ కొత్త ఆర్థిక కులాలను సృష్టిస్తున్న ఈ దౌర్భాగ్య వ్యవస్థపై మీ అక్షర శంఖారావం ఏది? విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కిన ఏసీ క్లాస్‌రూమ్‌ల మాయాజాలాన్ని బద్దలు కొట్టకపోతే, మన భవిష్యత్ తరాలు అక్షర బానిసలుగా మిగిలిపోవడం ఖాయం. పాలకులారా, అధికారులారా.. మీ కళ్లు తెరిపించడానికే ఈ 'భారత శక్తి' మేలుకొలుపు!

2లో..

(పరిశోధనాత్మక పాత్రికేయులు ఎం వేణుగోపాల్ రెడ్డి.. మీ.. వీ.జీ.)

## విత్తనాల నుంచి కొనుగోళ్ళ దాకా..

### సమగ్ర కార్యాచరణకు అధికారుల ప్రత్యేక కమిటీ

- రైతు వేదికల్లో విత్తనాలు, ఎరువుల పంపిణీ
- ఎరువులపైన కేంద్రం పైన ఎప్పటికప్పుడు ఒత్తిడి..
- ఎంపీలతో కలిసి కేంద్రం వద్దకు మంత్రుల టీం
- వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (భారత శక్తి)** రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి , వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి

2లో..

## యువతరమే దేశానికి దిక్సూచి

### సీ.పీ.ఎం శంఖారావం

- పెట్టుబడిదారుల చేతుల్లో బందీగా దేశ ఆర్థిక వ్యవస్థ!
- అమెరికా ఆంక్షలను ఎదుర్కొనలేని దుస్థితిలో కేంద్రం!
- హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం!
- సమ సమాజ స్థాపన కోసం యువతరం కదలాలి: జాన్ వెస్లీ, బీవీ రాఘవులు

పెట్టుబడిదారుల చేతిలో బందీ అయిన ఆర్థిక వ్యవస్థ, అమెరికా అడుగులకు మడుగులొత్తే కేంద్ర విధానాలు, ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన రాష్ట్ర సర్కారు.. వెరసి నేటి రాజకీయ చదరంగంలో సామాన్యుడు బలిపశువు అవుతున్నాడు. ట్రంప్ పేరుతో రోడ్లకు రంగులు పూస్తూ, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్న పాలకుల దివాళాకోరుతనానికి అద్దం పట్టింది కొత్తపేట యువ సమ్మేళనం. ఆరు గ్యారంటీల ముసుగులో రైతులను నడిసముద్రంలో ముంచిన పాలకుల నిద్రమత్తు వదిలించాలంటే, కేవలం ఓటర్లుగా మిగిలిపోతున్న యువతరం ఇకనైనా మేల్కొని కదం తొక్కాలి. వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు యువశక్తే అసలైన దిక్సూచి కానుంది.




**ఎల్బీనగర్, జూన్ 16 (భారత శక్తి):** యువశక్తితోనే దేశాభివృద్ధి సాధ్యమని, పెట్టుబడిదారుల కరడుగట్టిన పిడికిలి నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి యువతరం కదం తొక్కాలని సీపీఎం (భారత కమ్యూనిస్టు పార్టీ-మార్క్సిస్టు) పిలుపునిచ్చింది. మంగళవారం కొత్తపేటలోని బీజేఆర్ భవనంలో నిర్వహించిన 'యువ కమ్యూనిస్టుల సమ్మేళనం' దేశ రాజకీయాల్లో మార్పుకు వేదికైంది. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని జాతీయ, రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు.

### దేశ భవిష్యత్తు తాకట్టు: బీవీ రాఘవులు తీవ్ర విమర్శలు

సమ్మేళనంలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ భవిష్యత్తును అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టిందని ధ్వజమెత్తారు. దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్ళిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. "భారత నావికులను పొట్టనబెట్టుకుంటున్నా అమెరికాను ప్రశ్నించే ధైర్యం ప్రధానికి లేదు. ఇరాన్‌పై అమెరికా చేస్తున్న యుద్ధానికి మోదీ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దారుణం. దేశ ప్రయోజనాలకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా ప్రధాన శత్రువులే."

2లో..

## టెలిగ్రామ్ యాప్‌ను బ్లాక్ చేసిన కేంద్రం

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ఖర్గే



**న్యూఢిల్లీ (భారత శక్తి)** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నీట్ పరీక్ష వివాదంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. వరుస పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మంగళవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కోట్లాది మంది యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో

2లో..

## గ్రామీణ ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలే

### - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్






**కరీంనగర్ (భారత శక్తి)** ఏళ్ల పాలన నేపథ్యంలో మానకొండూరులో ఆర్ఎంపీ, పీఎంపీలతో కేంద్ర మంత్రి 'చాయ్ పే చర్చ'తమపై దాడులను అరికట్టాలని కేంద్ర మంత్రికి ఆర్ఎంపీల వినతి. సంఘ భవనానికి ఆర్థిక సాయం అందించాలని విజ&రుప్తితెలంగాణ మెడికల్ కౌన్సిల్ మాపై దాడులు చేస్తున్నారు మమ్ముల్ని ఇబ్బందులు పెడుతున్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు లేని గ్రామీణ సమాజాన్ని ఊహించుకోలేమని చెప్పారు. అలాంటి వారిపై దాడులు చేయడం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు. గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్థంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ప్రధాని నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. మానకొండూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆర్ఎంపీ, పీఎంపీలతో "చాయ్ పే చర్చ" కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సమాజంలో అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ సిద్ధాంతమని, తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మహనీయుడు మోదీ అని కొనియాడారు. మోదీ పాలనా విజయాలను వివరించడంతోపాటు ప్రజలకు మరింత మేలు

2లో..

## ఐక్యత తో పని చేయాలి ఆదర్శ గ్రామలుగా తీర్చిదిద్దాలి:

### - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్ (భారత శక్తి)** హరీష్ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో ఫోరమ్ సమిష్టిగా పని చేయాలిగ్రామాల అభివృద్ధి లో నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందినారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం ను అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. నూతనంగా ఎన్నికైన నారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ను సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా వాళ్లను శాలువా తో

2లో..

## మెట్రోపై రగడ..

### ఐఆర్ఎఫ్‌సీ రుణాలకు సాంకేతిక ఇబ్బందులున్నాయి: కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (భారత శక్తి)** మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకుంటోందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఖండించారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో రేవంత్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 అమలుకు కేంద్రం రూ. 1,200 కోట్లు అందించిందని వెల్లడించారు. మెట్రో విస్తరణ కోసం మరింత చురుగ్గా పనిచేయాలని తానే రేవంత్‌రెడ్డికి లేఖ రాశానన్నారు. ఐఆర్ఎఫ్‌సీ ద్వారా రుణం పొందేందుకు కూడా కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. ఐఆర్ఎఫ్‌సీ రూ. 13 వేల కోట్ల రుణ ప్రతిపాదన విషయంలో కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నాయని తెలిపారు. వాటిని కేంద్రంతో చర్చించి పరిష్కరించుకోవాల్సింది పోయి రాజకీయ విమర్శలకు దిగడం సరికాదన్నారు. ఆ సమస్యను తనపై నెట్టేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు.

2లో..

## జీహెచ్ఎంసీలో 'డీజిల్' దొంగలు..

### నిబంధనలు తుంగలో తొక్కి రూ. కోట్ల ప్రజాధనం లూటీ!

- కవాడిగూడ వర్క్‌షాప్ కేంద్రంగా 'ఫోర్‌మెన్ ఫారూక్' అవినీతి సామ్రాజ్యం..
- నకిలీ కూపన్లు, ఫోర్జరీ స్టాంపులతో దొంగ దందా!
- కమిషనర్ సర్క్యులర్ 4089 ధిక్కరణ..
- అసిస్టెంట్ ఇంజనీర్ల అవతారమెత్తిన ఫోర్‌మెన్‌లు..
- జీపీఎస్ డేటాకు, కూపన్లకు పొంతనే లేదు!
- ఫారూక్ అవినీతి లీలలు..
- కంటితుడుపుగా మారిన విజిలెన్స్..
- 'ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్' ఆధ్వర్యంలో ఏసీబీ విచారణకు డిమాండ్!
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్
- దృష్టి సారించకపోతే అబాసు పాలు కాక తప్పదు..!







**హైదరాబాద్, జూన్ 16 (భారత శక్తి ):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం.ఎం.సి), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి.ఎం.సి) విభాగాల్లో ఇంధన సరఫరా, వాహనాల మరమ్మత్తుల పేరుతో అక్షరాలా కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పడుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాలను, కమిషనర్ జారీ చేసిన స్పష్టమైన నిబంధనలను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా బేఖాతరు చేస్తున్నారు. ముఖ్యంగా కవాడిగూడ వర్క్‌షాప్ కేంద్రంగా "ఫోర్‌మెన్ ఫారూక్" సాగిస్తున్న అవినీతి అక్రమాలు

3లో..

# సంపాదకీయం

భారత శక్తి
VOICE OF INDIAN

## మళ్లీ అఖండ కాంగ్రెస్..


ప్రధాని నరేంద్ర మోదీని, ఎన్డీయే ఎదుర్కోడానికి కాంగ్రెస్ భారీ స్కెచ్ వేస్తోంది. "అఖండ కాంగ్రెస్" దిశగానే అడుగులు వేస్తోంది. ప్రాంతీయ పార్టీలను కాంగ్రెస్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు పంపుతోంది. దీంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి బయటకువెళ్లి, పార్టీలు పెట్టిన నేతలను సొంతగూటికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలను మొదలు పెట్టింది. నేతలే కాదు, పార్టీలు సైతం విలీనానికి ప్రాథమిక దశలో సానుకూలంగా వుంటూ, చర్చలు సాగిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ లో కలిపేసి, బలమైన శక్తిగా మారాలని ఆ ప్రాంతీయ పార్టీల నేతలు ఆలోచనలో వున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన చర్లు కూడా కొనసాగుతున్నాయి.మొదట ఈ విలీన ప్రతిపాదన తృణమూల్ కాంగ్రెస్ తో ప్రారంభమైంది.బెంగాల్ లో ఓటమి పాలైన తర్వాత, మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ లో తిరుగుబాటు బావుటా ఒక్కసారిగా పైకి వచ్చేసింది. ఏకంగా 20 మంది తాము ఎన్డీయేలో చేరేందుకు సిద్ధంగా వున్నామని ఎంపీలు ప్రకటించారు. దీంతో తృణమూల్ కాంగ్రెస్ లో వివాదం రేగింది. అలాగే అభిషేక్ బెనర్జీ చుట్టూ వివాదాలు చుట్టుకున్నాయి. అంతలోనే ఢిల్లీలో ఇండియా కూటమి సమావేశం కూడా జరిగింది. కొన్ని రోజులుగా ఇండియా కూటమి సమావేశాలకు మమతా దూరంగా వుంటూ వస్తున్నారు. ఎప్పుడైతే బెంగాల్ లో ఓడిపోయారో, ఇండియా కూటమి సమావేశానికి హాజరయ్యారు.ఇంతలోనే తృణమూల్ ను కాంగ్రెస్ లో కలిపేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీని ద్వారా ఇరు పార్టీలకు కూడా లాభం చేకూరుతుందని, ఇందుకు సోనియా, ప్రియాంక, రాహుల్ డీల్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. అంతలోనే సోనియా, మమత భేటీ కూడా జరిగింది. అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కోడానికి విలీనం చేయాలని భావించారు. గతంలో కాంగ్రెస్ నుంచి విడిపోయి పార్టీ పెట్టుకున్న వారంతా తిరిగి కాంగ్రెస్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు జోరందుకున్నాయి. తాజాగా మరో వార్త కూడా హల్ చల్ చేస్తోంది. ఎన్సీపీ శరద్ పవార్ కూటమి కూడా కాంగ్రెస్ లో విలీనం అయ్యే అవకాశాలు వున్నట్లు వార్తలు వస్తున్నాయి. 1999 లో కాంగ్రెస్ తో విభేదించి శరద్ పవార్ ఎన్సీపీని స్థాపించారు. సోనియా గాంధీ విదేశీయతను పవార్ ప్రశ్నించడంతో కాంగ్రెస్ బహిష్కరించింది. అలాగే సంగ్మా, తారీఖ్ అన్వర్ ను కూడా బహిష్కరించారు. వీరు ముగ్గురు కలిసి ఎన్సీపీని స్థాపించారు. టీఎంసీ మాదిరిగానే ఎన్సీపీలోనూ సంక్షోభం వుంది. అజిత్ పవార్ నాయకత్వంలో తిరుగుబాటు బావుటా ఎగరేశారు. దీంతో పార్టీ చీలిపోయింది. అయితే విలీన ప్రతిపాదన తమ వద్దకు రాలేదని సుప్రియా సూలే ప్రకటించారు. తాము కూడా అలా అనుకోవడం లేదని ప్రకటించారు. అలాగే మరి కొందరు కూడా కాంగ్రెస్ లో విలీనం అవ్వాలని కాంగ్రెస్ ప్రతిపాదనలు పంపింది. మరో వైపు న్ని రోజులుగా తృణమూల్ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయిపోతోందన్న వార్తలు భారీగా చక్కర్లు కొడుతున్నాయి. ఈ మేరకు మమతా బెనర్జీ కాంగ్రెస్ అగ్రనేత సోనియాతో కూడా భేటీ అయ్యారు. దీంతో ఈ వార్తకు మరింత ఊతమిచ్చింది. అయితే దీనిపై కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. విలీనంపై వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ ఇద్దరూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీని కలిసిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అది ఓ సాధారణ సమావేశమేనని స్పష్టం చేశారు. అసలు విలీనం గురించి చర్చలే జరగలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారుకాంగ్రెస్ పార్టీలో వైసీపీ విలీనం అని కొందరు లేదు ఇండియా కూటమిలో చేరి కాంగ్రెస్ తో పొత్తులు పెట్టుకుంటారు అని మరి కొందరూ ఇలా రకరకాలైన ప్రచారం చేస్తున్నారు. అయితే ఏపీలో పొలిటికల్ సన్నివేశం పూర్తిగా వేరు అని గుర్తు చేస్తున్నారు. జగన్ ఆలోచనలు ఆయన మనస్తత్వం కాంగ్రెస్ ని జగన్ వీడిన సందర్భం ఇవన్నీ గుర్తు చేసుకుంటున్న వారు మాత్రం వైసీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ లో విలీనం అయ్యే ప్రసక్తి లేదని అంటున్నారు. ఏపీలో ఈ రోజుకీ ఒంటరిగానే 40 శాతం ఓటు షేర్ ని సాధించి రేపటి ఎన్నికల్లో గెలిచే పార్టీగా ముద్ర ఉన్న వైసీపీకి కాంగ్రెస్ ని కౌగిలించుకోవడం అవసరమా అన్న ప్రశ్న కూడా రాజకీయ విశ్లేషకులు పలువురు వేస్తున్నారు.ఏపీ రాజకీయాలలో చూస్తే కనుక జగన్ ఒంటరిగానే ఉండేందుకు ఇష్టపడుతున్నారు అని అంటున్నారు. జాతీయ స్థాయిలో బీజేపీకి సందర్భానుసారం విధానాల ప్రాతిపదికన అంటూ బిల్లులకు వైసీపీ మద్దతు ఇస్తోంది. ఆ విధంగా బీజేపీ పెద్దల వద్ద వైసీపీ గుడ్ విల్ సంపాదించుకుంది. అందుకే ఏపీలో టీడీపీ కూటమి మీద ధీటుగా పోరు చేస్తోంది అని అంటున్నారు. ఇక 2029 లో బీజేపీ టీడీపీ జనసేన కూటమిగా వచ్చినా కూడా వైసీపీ ఒంటరిగానే పోరుకు సిద్ధపడుతుందని చెబుతున్నారు. జనాలు నచ్చకపోతే కూటములను అయినా ఓడిస్తారు అన్నది దేశంలో చాలా ఎన్నికలు నిరూపించాయని కూడా వైసీపీ నేతలు అంటున్నారు. పైగా వైసీపీకి చెక్కుచెదరని ఓటు బ్యాంక్ 40 పర్సెంట్ ఉందని మరో పది శాతం తెచ్చుకుంటే అధికారం సొంతం అవుతుందని కూడా లెక్క వేస్తున్నారు.

ఇక 2029 ఎన్నికలు చూస్తే కచ్చితంగా ఏ కూటములకు పూర్తి స్థాయిలో మెజారిటీ దక్కే సీన్ ఉండదని కూడా అంటున్నారు. బీజేపీని మూడు సార్లు చూసిన జనాలు ఈసారి పూర్తిగా ఏకపక్షంగా నెత్తికెత్తుకోరు అని అంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి బలం పెరిగినా కూడా మ్యాజిక్ ఫిగర్ కి దగ్గరగా రాలేరని అంటున్నారు. దాంతో న్యూట్రల్ గా ఉండే పార్టీలకు ఆ ఎన్నికల తరువాత డిమాండ్ పెరుగుతుందని అపుడు వైసీపీ లాంటి పార్టీలే కీలకంగా జాతీయ స్థాయిలో మారుతాయని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు లెక్క వేస్తున్నారు.


ఈ క్రమంలో వైసీపీ అన్ని ఆప్షన్లూ ఓపెన్ గా ముందు పెట్టుకుంటుంది అని అంటున్నారు. అంతే తప్ప పొత్తుల పేరుతో ముందే కమిట్ అయిపోతే ఆ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునే చాన్స్ కోల్పోతామని అంటున్నారు. ఏపీలో ఎలా చూసుకున్నా కాంగ్రెస్ అయితే ఈ రోజుకీ లేదని అంటున్నారు. మరో మూడేళ్ళలో కూడా అద్భుతాలు జరిగి కాంగ్రెస్ ఎదుగుతుందని కూడా ఎవరూ అనుకోవడం లేదని అంటున్నారు. అందువల్ల కాంగ్రెస్ తో పొత్తులు కానీ విలీనాలు కానీ వైసీపీకి అవసరం లేదని అంటున్నారు.

పైగా జగన్ ని నాడు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అవమానించిందని అందుకే బయటకు రావాల్సి వచ్చిందని అంటున్నారు. ఇక జగన్ మీద నాడు సీబీఐ కేసులు పెట్టడంతోనే ఆయన పదహారు నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించాల్సి వచ్చిందని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తానికి చూస్తే వైసీపీ కాంగ్రెస్ అనేది కలవడం అంటే అది ఇప్పట్లో జరిగేది కాదని అంటున్నారు ఒకవేళ 2029 ఎన్నికల తరువాత కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి అధికారానికి దగ్గరగా వస్తే కనుక అపుడు ఆలోచించే వీలు ఉందని కూడా అంటున్నారు. సో ప్రస్తుతానికి వస్తున్నవి అన్నీ ఊహాగానాలే అని కూడా అంటున్నారు.

# జీహెచ్ఎంసీలో 'డీజిల్' దొంగలు..




మున్సిపల్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. కమిషనర్ ఆర్డర్‌ను ధిక్కరిస్తూ, నకిలీ కూపన్లు, ఫోర్జరీ సంతకాలతో సాగుతున్న ఈ 'డీజిల్ మాఫియా' వ్యవహారంపై 'ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్' సంస్థ సంచలన ఆధారాలను బయటపెట్టింది. ఉన్నతాధికారుల ముడుపుల అండతోనే ఫారూక్ లాంటి వారు సమాంతర దోపిడీ వ్యవస్థను నడుపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



కవాడిగూడ వర్క్ షాప్ లో ఫోర్ మెన్ ఫారూక్ ఇష్యూ చేసిన దొంగ డీజిల్ కూపన్లు.

### కమిషనర్ సర్క్యులర్ నెం. 4089 భేఖాతరు.. 'యాక్టింగ్ ఏఈ'గా ఫారూక్ అవతారం!

జీహెచ్ఎంసీ పరిధిలోని వాహనాలకు ఇంధనాన్ని కేటాయించే విషయంలో మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన 'సర్క్యులర్ నెంబర్ 4089/జిహెచ్ఎంసి/హెచ్‌డఎస్/2025' ను జారీ చేశారు. దీని ప్రకారం కేవలం సహాయక ఇంజనీర్లు (ఎ.ఈ) మరియు విభాగపు ఇంజనీర్లు (డి.ఈ) లాంటి ఉన్నతాధికారులు మాత్రమే ఆన్‌లైన్ డీజిల్ కూపన్లను పరిశీలించి, ఇష్యూ చేయాల్సి ఉంటుంది.కానీ క్షేత్రస్థాయిలో సీన్ రివర్స్ అయింది. వర్క్‌షాప్‌లలో పనిచేసే ఫోర్‌మెన్‌లు, ముఖ్యంగా కవాడిగూడలో ఫారూక్ తానే ఉన్నతాధికారి అన్నట్లుగా అవతారమెత్తాడు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే 'యాక్టింగ్ ఏఈ/డిఈ'గా చలామణీ అవుతూ యధేచ్ఛగా కూపన్లు జారీ చేస్తున్నాడు.

### దొంగ కూపన్ల దందా.. కోట్లల్లో గండి:

మార్చి నెలకు సంబంధించిన ఆన్‌లైన్ డీజిల్ కూపన్లను ముందే ప్రింట్ తీసి, వాటిపై ప్రభుత్వ నకిలీ స్టాంపులు వేసి ఫోర్‌మెన్ ఫారూక్ దొంగచాటుగా భారీ ఎత్తున అమ్ముకున్నట్లు విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది.

### కవాడిగూడ వర్క్‌షాప్‌లో 'మరమ్మత్తుల' మాయాజాలం.. నెలకు రూ. 35 లక్షల దోపిడీ!

డీజిల్ దందా మాత్రమే కాదు, జీహెచ్ఎంసీ ట్రాన్స్పోర్ట్ సెక్షన్ లో అంతకు మించిన స్కామ్ నడుస్తోంది. ముఖ్యంగా కవాడిగూడ పరిధిలోని ట్రాన్స్పోర్ట్ సెక్షన్ లో వాహనాల రిపేర్లు మరియు మరమ్మత్తుల పేరుతో ఫారూక్ అండ్ గ్యాంగ్ అక్రమాలకు తెరలేపారు. వాహనాలు షెడ్డులోనే మూలుగుతున్నా, కండిషన్‌లో ఉన్నా సరే.. ప్రతి నెలా దాదాపు 'రూ. 35 లక్షల దొంగ బిల్లులు' సృష్టిస్తున్నారు. ఉనికిలో లేని వాహనానికి కూడా డీజిల్ కొట్టేస్తూ, నకిలీ రిపేర్ బిల్లుల ద్వారా ఏటా కోట్ల రూపాయల నిధులను ఈ అక్రమార్కుడు నొక్కేస్తున్నాడని ప్రధాన ఆరోపణ.

### జీపీఎస్ డేటాకు, కూపన్లకు పొంతనే లేదు!

ఆధునిక సాంకేతికత ప్రకారం ప్రతి మున్సిపల్ వాహనానికి లాగ్‌బుక్ తో పాటు జీపీఎస్ ట్రాకింగ్ ఉండాలి. వాహనం తిరిగిన కిలోమీటర్లకు, వినియోగించిన ఇంధనానికి ( కిలోమీటర్




ఫ్యూయల్ రేషియో) లెక్క సరిపోవాలి. కానీ, ప్రాథమిక ఆధారాల ప్రకారం వాహనాల జీపీఎస్ డేటాకు, ఆన్‌లైన్ కూపన్ల ద్వారా జారీ అయిన డీజిల్ పరిమాణానికి ఎక్కడా పొంతన కుదరడం లేదు. వాహనాలు రోడ్డెక్కకుండానే, కేవలం కాగితాల్లోనే వేల కిలోమీటర్లు తిరిగినట్లు చూపిస్తూ డీజిల్ ముంచేస్తున్నారు.

### విజిలెన్స్ కళ్ళు మూసిందా? ఏసీబీ విచారణ జరపాలి:

ఈ భారీ కుంభకోణం గత మూడేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నా.. జీహెచ్ఎంసీ విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులకు సైతం ఈ అక్రమ రిపేర్ల స్కామ్, డీజిల్ దందాలో 'నెలవారీ మామూళ్లు' అందుతుండటం వల్లే విజిలెన్స్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.కవాడిగూడ వర్క్‌షాప్‌లో ఫోర్‌మెన్ ఫారూక్ నకిలీ కూపన్లతో డీజిల్ అమ్ముకుంటూ మున్సిపల్ ఖజానాకు భారీగా గండి. తప్పుడు రిపేర్ బిల్లులతో కోట్లు కొల్లగొడుతున్న ఫారూక్ అవినీతిపై తక్షణమే విజిలెన్స్, ఏసీబీ (కూజదీ) ఎంక్వయిరీకి ఉన్నతాధికారులు ఆదేశించాలి. ట్రై కార్పొరేషన్ స్పెషల్ అధికారి జయేష్ రంజన్ ఐఏఎస్ ఈ అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, మున్సిపల్ శాఖ మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఈ దోపిడీపై దృష్టి సారించాలని పౌర సమాజం డిమాండ్ చేస్తోంది.

### 'ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్' ప్రధాన డిమాండ్లు:


- ఈ వ్యవహారంపై ప్రత్యేక ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలి.
- స్టేట్ విజిలెన్స్ మరియు అవినీతి నిరోధక శాఖ (కూజదీ) కు ఈ ఆధారాలను అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలి.
- నకిలీ కూపన్లు సృష్టించిన ఫోర్‌మెన్ ఫారూక్‌పై, అతనికి సహకరించిన ఉన్నతాధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
- లూటీ చేసిన ప్రజాధనాన్ని బాధ్యుల నుంచి పైసా పైసాతో సహా రికవరీ చేయాలి.

# మల్కాజ్‌గిరిలో 'హుక్కా' గుట్టురట్టు

## - 14 కేంద్రాలపై ఎస్ఓటీ మెరుపు దాడులు!

**- నలుగురిపై కేసులు, ఏడుగురు నిర్వాహకుల అరెస్ట్**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ తప్పదని పోలీస్ కమిషనర్ హెచ్చరిక**






మల్కాజ్‌గిరి, జూన్ 16 (భారత శక్తి ): యువతను మత్తు వైపు మళ్లిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా సెంటర్లపై మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం (జూన్ 15) కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కేఫ్‌ల చాటున సాగుతున్న ఈ అక్రమ దందాను రట్టు చేస్తూ భారీ ఎత్తున దాడులు నిర్వహించారు.

### - 14 కేంద్రాలపై నిఘా..

### 4 పోలీస్ స్టేషన్లలో కేసులు!

ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మల్కాజ్‌గిరి పరిధిలోని మొత్తం 14 హుక్కా సెంటర్లు, కేఫ్‌లను పోలీసులు జల్లెడ పట్టారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుపుతున్న నాలుగు నిర్వాహక సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చట్టవిరుద్ధంగా హుక్కా సరఫరా చేస్తున్న ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.

- ఆపరేషన్ రిపోర్ట్ - ఒక్క నజర్ లో:
మొత్తం తనిఖీ చేసిన కేంద్రాలు:14,
నమోదైన కేసులు:04,
అరెస్టయిన నిందితులు:07,పరిధిలోకి వచ్చే పోలీస్ స్టేషన్లు: 04,

### - లైసెన్స్ లేకుంటే జైలుకే : పోలీస్ కమిషనర్ హెచ్చరిక

పబ్లిక్ హెల్త్, భద్రతా ప్రమాణాలను తుంగలో తొక్కి, కనీస అనుమతులు లేకుండా కేఫ్‌ల చాటున హుక్కా సెంటర్లను నడపడంపై మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి అక్రమ నిర్వహణల వల్ల ప్రజారోగ్యానికి, శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. హుక్కా సెంటర్లు, కేఫ్ నిర్వాహకులు ఎవరైనా సరే.. ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందిన తర్వాతే వ్యాపారాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, సరుకును సీజ్ చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ప్రజలు సమాచారం అందించాలి

కమిషనరేట్ పరిధిలో ఇలాంటి తనిఖీలు, ఆకస్మిక దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. స్థానికంగా ఎక్కడైనా అక్రమ హుక్కా సెంటర్లు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరారు.

సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ ముమ్మర దాడులు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి (ఐపీఎస్) ప్రత్యక్ష పర్యవేక్షణలో, రోడ్ సేఫ్టీ ఉ ఇన్‌ఛార్జ్ గారు డీసీపీ కె. మనోహర్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## ముధోల్ నియోజకవర్గంలో SIR హెల్ప్ డెస్క్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

**- సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్.**




నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి )భైంసా, ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (SIR) ప్రక్రియలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ తెలిపారు.భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం పై అంతస్తులో ఈ హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. SIR ప్రక్రియకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు, సమస్యలు లేదా సమాచారం అవసరమైన పక్షంలో నేరుగా హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.అర్హులైన ఓటర్ల వివరాలు, నమోదు, మార్పులు, సవరణలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను హెల్ప్ డెస్క్ ద్వారా పరిష్కరించగలమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. SIR ప్రక్రియను పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ వెల్లడించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి ) కుబీర్ గ్రామీణ ప్రజలందరికీ ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టర్, కుబీర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. వైద్యులతో మాట్లాడుతూ, రోజువారీగా ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లు, రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ వసతిగృహాన్ని తనిఖీ చేశారు. హాజరైన విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నూతన ఏకరూప దుస్తులను అందించారు. ప్రభుత్వం, విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోని విధంగా సౌకర్యాలు కల్పిస్తుందని, వీటన్నింటినీ వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు. వసతి గృహ ప్రహరీ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీదేవి ఎంపీడీవో భీమేష్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు సహించవద్దు..

**- షీ టీమ్స్‌ను ఆశ్రయించండి**

**- ఉపాధి కూలీలకు షీ టీమ్ పోలీసుల పిలుపు**




మంచిర్యాల ప్రతినిధి, జూన్ 16( భారత శక్తి):రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్‌ఐ ఉషారాణి ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కల్పించేందుకు కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మహిళల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ఈవ్‌టీజింగ్,సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, టీ-సేఫ్ (౧-ఝుటవ) యాప్ వినియోగం,షీ టీమ్స్ సేవలపై అవగాహన కల్పించారు.మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లకు సమాచారం అందించాలని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల బస్సు పాస్‌లకు గడువు పొడిగింపు

**- నిర్మల్ డిపిఆర్ఓ విష్ణువర్ధన్.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16. ( భారత శక్తి ): రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టుల బస్సు పాస్‌ల గడువును 14 రోజుల పాటు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026-28 కాలానికి అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి వెల్లడించారు.ఇప్పటికే అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు టీజీఎస్‌ఆర్టీసీ వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి, 2026 జూన్ 17 నుంచి 2028 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అయ్యే రాయితీ బస్సు పాస్‌లు జారీ చేయాలని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు.అలాగే, కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇంకా అందని జర్నలిస్టులకు ప్రస్తుతం ఉన్న బస్సు పాస్‌లను జూన్ 17 నుంచి జూన్ 30 వరకు కొనసాగించాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల గడువును పరిగణనలోకి తీసుకోకుండా ఈ కాలంలో పాస్‌లను చెల్లుబాటుగా గుర్తించాలని లేఖలో పేర్కొన్నారు.కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ పూర్తయ్యే వరకు జర్నలిస్టులకు ప్రయాణ సౌకర్యాల్లో అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ నిర్మల్ డిపిఆర్ఓ విష్ణువర్ధన్. అక్రిడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్టాప్ డయేరియా' క్యాంపెయిన్ పోస్టర్లను ఆవిష్కరించిన డి ఆర్ ఓ




వై ఎస్ ఆర్ కడప,జూన్ 16(భారత శక్తి ) : జిల్లాలో డయేరియా నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ వారు రూపొందించిన ‘స్టాప్ డయేరియా క్యాంపెయిన్’ పోస్టర్లను కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ కార్యక్రమం లో డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మల్లికార్జునుడు మాట్లాడుతూ “డయేరియా వల్ల ముఖ్యంగా 5 ఏళ్లలోపు పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. పరిశుభ్రమైన తాగునీరు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం,పరిసరాల పరిశుభ్రత, సకాలంలో ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లు వాడటం ద్వారా డయేరియాను 100% నివారించవచ్చు” అని తెలిపారు.

# నిర్మల్‌లో ఆర్టీఏ అధికారుల స్పెషల్ డ్రైవ్

**-ఫిట్‌నెస్ లేని నాలుగు స్కూల్ బస్సులు సీజ్**

**-జిల్లాలో ఇంకా 93 బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు పెండింగ్.**





నిర్మల్, జూన్ 16 (భారత శక్తి): పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిర్మల్ జిల్లా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సోమవారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని పలు స్కూల్ బస్సులను గుర్తించి చర్యలు తీసుకున్నారు. నిర్మల్‌లో ఏఎంవీఐ ఆసిఫ్, భైంసాలో ఏఎంవీఐ రజనీకాంత్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా విజేత హైస్కూల్, విజయ హైస్కూల్, గౌతమి హైస్కూల్, శ్రీ మేధా హైస్కూల్‌లకు చెందిన బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు గుర్తించారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు, అవసరమైన పత్రాలు లేకపోవడంతో ఆయా బస్సులను అధికారులు సీజ్ చేశారు. మరికొన్ని పాఠశాలల బస్సుల్లో కూడా ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేయకుండానే విద్యార్థులను రవాణా చేస్తున్నట్లు గుర్తించి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. మోటారు వాహనాల చట్టం-1988 ప్రకారం విద్యాసంస్థల బస్సులు ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించుకోవాలి. అలాగే వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్, పర్మిట్, కాలుష్య నియంత్రణ (౹ాఖజ) సర్టిఫికెట్‌లు ఉండాలి. పాఠశాల బస్సుల్లో స్పీడ్ గవర్నర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరం, అత్యవసర ద్వారం, సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ వంటి భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు నడిపితే భారీ జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని తెలిపారు. జిల్లాలో మొత్తం 286 ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఉండగా, ఇప్పటివరకు 193 బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా 93 బస్సులు ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరుకాకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలు వెంటనే తమ వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేయించి నిబంధనలను పాటించాలని సూచించారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మరిన్ని ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. “విద్యార్థుల భద్రతతో రాజీ లేదు.. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తప్పవు” అని ఆర్టీఏ అధికారులు హెచ్చరించారు.

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం.

**రక్తదానం మహాదానం - మీ ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు”.**




నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16(భారత శక్తి ): డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కడం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కడం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో యువకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కడం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం మరొకరి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన వారికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంపొందించడం, అత్యవసర పరిస్థితుల్లో రక్త కొరత లేకుండా చూడడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## ధర్మారం ఎస్సీ బాలుర వసతి గృహంలో 55 సీట్లు ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానం.




భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 16: కోనరావుపేట మండలంలోని ధర్మారం షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) బాలుర వసతి గృహంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు 100 మంది విద్యార్థులకు సరిపడా స్వంత భవనం ఉండగా, ప్రస్తుతం 45 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. మరో 55 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్ జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో సంప్రదించాలని కోరారు.

## వేములవాడలో ఈ నెల 24న కోడెల పంపిణీ.

భారత శక్తి న్యూస్, వేములవాడ, జూన్ 16: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గోశాలలోని 100 కోడెల జతలను బుధవారం నాడు అర్హులైన రైతులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మీ ఈ పథకానికి రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన రైతులు అర్హులని ఆయన స్పష్టం చేశారు. 1.5 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి కలిగిన సన్నకారు, చిన్నకారు రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో కోడెలు తీసుకున్న రైతులు గానీ, వారి కుటుంబ సభ్యులు గానీ ప్రస్తుతం దరఖాస్తు చేయడానికి అర్హులు కారని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు మరియు ఇతర సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ నెల 21వ తేదీ లోగా https://rajannasircilla.telangana.gov.in/ వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రైతులు, ఆ పత్రాలతో ఈ నెల 24 (బుధవారం) ఉదయం 8:00 గంటలకల్లా తిప్పాపూర్ గోశాల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈసారి అర్హులైన రైతులకు పూర్తి పారదర్శకంగా, జియో ట్యాగింగ్ చేసిన కోడెలను మాత్రమే పంపిణీ చేయనున్నట్లు అధికారి తెలిపారు. వెబ్‌సైట్‌లో రైతుల వివరాల నమోదు, కోడెలకు జియో ట్యాగింగ్ ఉండటం వల్ల జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను నిరంతరం పర్యవేక్షించవచ్చని పేర్కొన్నారు. కోడెలను తీసుకెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా చూసుకోవాలని, ఒకవేళ జీవాలు పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

## ఐఐఐటి బాసరలో సీటు సాధించిన విద్యార్థినికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జూన్ 16: లింగంపేట్ మండలం శెట్పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఐఐఐటి బాసరలో సీటు సాధించిన నిరుపేద విద్యార్థిని డి. నిఖితను అభినందించారు. విద్యార్థిని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆమె విద్యాభ్యాసానికి తోడ్పాటుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రూ. 10,000 ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదని, అర్హులైన విద్యార్థులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు.ఎక్సైజ్ శాఖ ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 67 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎమ్మార్వో, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం. రాజన్న, ఏ. నాగరాజు గౌడ్, సంజీవరెడ్డి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని యూరియా పొందాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జూన్ 16: రైతులు మొబైల్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని యూరియా ఎరువులను పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లింగం పేట మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.యూరియా పంపిణీలో పారదర్శకత, సౌలభ్యం కోసం అమలు చేస్తున్న మొబైల్ యాప్ ద్వారా రైతులు ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దీంతో రద్దీ తగ్గడంతో పాటు రైతులు నిర్ణీత సమయంలో ఎరువులు పొందగలరని తెలిపారు.మొబైల్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి స్లాట్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి పంటల దిగుబడిని పెంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఎస్వో, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్), విద్యుత్ శాఖ అధికారులు, ఎంఈవో, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు వరం.. ఇండిరానగర్‌లో బీడీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ హెల్త్ యూనిట్ సేవలు

**- వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. మహేష్ బాబు.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి ) బీడీ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇండిరానగర్‌లో ఏర్పాటు చేసిన బీడీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ హెల్త్ యూనిట్ ద్వారా ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయని వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. మహేష్ బాబు తెలిపారు. బీడీ కార్మికుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ హెల్త్ యూనిట్‌లో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డా. ఎస్. మహేష్ బాబు మాట్లాడుతూ, బీడీ పని చేసే కార్మికులు తరచూ శ్వాసకోశ, ఊపిరితిత్తులు, రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉన్నందున వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. హెల్త్ యూనిట్‌లో రోజువారీ ఓపీ సేవలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కేంద్రంలో స్పెషలిస్ట్ మరియు సూపర్ స్పెషాలిటీ కన్సల్టేషన్ సేవలు, నర్సింగ్ సేవలు, బీపీ, మధుమేహం, థైరాయిడ్ తదితర వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే పీ.ఎఫ్. కార్డు కలిగిన బీడీ కార్మికులు, వారి జీవిత భాగస్వాములు, పిల్లలు మరియు ఆధారపడిన కుటుంబ సభ్యులు ఈ సేవలను పొందవచ్చని తెలిపారు. బీడీ కార్మికులు తమ బీడీ కార్మికుల గుర్తింపు కార్డు, పీఎఫ్ లేదా ఎంప్లాయ్‌మెంట్ క్లెయిమ్ పత్రాలు, ఆయుష్మాన్ భారత్ కార్డు, ఆధార్ కార్డు, ఫొటోలు వంటి పత్రాలతో హెల్త్ యూనిట్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కేంద్రం సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పనిచేస్తుందని తెలిపారు. బీడీ కార్మికులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డా. ఎస్. మహేష్ బాబు పిలుపునిచ్చారు. కష్టపడే బీడీ కార్మికుల ఆరోగ్య సంరక్షణే మా లక్ష్యం. ఉచిత వైద్య సేవలు, మందులు, ఆరోగ్య పరీక్షల కోసం బీడీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ హెల్త్ యూనిట్‌ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. మహేష్ బాబు తెలిపారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి: ఎస్సై రమేష్

భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 16: చందుర్తి మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.

# ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి గితే.

భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 16: ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, మండలంలోని నేర చరిత్ర కలిగిన వారి వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. యువత గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్పీ హితవు పలికారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు, భద్రతకు ప్రతి గ్రామంలోనూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వర్ రావు, ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

**పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి: ఎస్సై వెంకట్రాజం**




భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 16: వేములవాడ రూరల్ మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపోండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ, నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ దగిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా**

వై ఎస్ ఆర్ కడప, జూన్ 16(భారత శక్తి ) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అర్జీదారులు సంతృప్తి చెందేలా. అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందించాలని, త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా తోపాటు సబ్ కలెక్టర్ భావన హాజరై ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

1) పెద్దముడియం మండలం బోడి తిప్పనపాడుకు చెందిన రాచకుంట శ్రీనివాసులు.. తనకు కడప జిల్లాలో ఏహెచ్ఏ పోస్టుల భర్తీలో తక్కువ మార్కులు ఉన్నవారికి మరియు నోటిఫికేషన్ రూల్స్ కు వ్యతిరేకంగా పోస్టింగ్ ఇచ్చారని.. తమ ఉద్యోగాలు మాకు వచ్చేలా న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

2) వీరబల్లి మండలం పెద్దవీడు గ్రామంకు చెందిన సి రాజారెడ్డి సర్వే నంబర్ 210, 9లో 45 సెంట్లు భూమిని వేరే వ్యక్తులు ఏపీ ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని.. విచారించి వారి పేరు రద్దుచేసి.. తన పేరుపైన నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

3) రేపల్లె గ్రామానికి చెందిన టీ.దస్తగిరి తన భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని న్యాయం చేయాలని కోరుతూ అభ్యర్థనను సమర్పించారు.

4) కడప మండలం పకీరుపల్లె కు చెందిన వేల్పుల మంజుల తన భర్త అనారోగ్య కారణాలతో చనిపోయారని తన వయస్సు 57 సం.లు ఉన్నాయని వితంతు పెన్షన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.

5) కడప మండలం హరిజనవాడకు చెందిన మన్నెం పేరమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ అర్జీని సమర్పించారు.

6) గోపవరం మండలంకు చెందిన టి.రమేష్, టీ. పవిత్ర లకు చ్రూూబౌ=జుxూ పాఠశాల రాయచోటి నుండి వారి పల్లెకు ట్రాన్స్ఫర్ చేయాలని కోరుతూ అర్జీని సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, రంగస్వామి, ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**: ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్.**




భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 16: ఇల్లంతకుంట మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపోండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ, నిర్వహణ కేసులు,వైవాహిక వివాదాలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ దగిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నేడు బుధవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. గార్డెన్‌లో మెగా జాబ్ మేళాను నిర్వహించేందుకు ఏర్పాట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.
జిల్లా కలెక్టర్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, తో కలిసి ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం వారు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో తాగునీరు, భోజనం, కూర్చునే వసతి, పార్కింగ్, షేడ్ తదితర ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొనే ఈ మెగా జాబ్ మేళాలో విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నందున కంపెనీల వారీగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, అభ్యర్థులు సులభంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, డీఎస్పీ రవీందర్, తహసీల్దార్ విజయభాస్కర్, సీఐ దయాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న డి ఆర్ సి సమావేశం

వై ఎస్ ఆర్ కడప,జూన్ 16(భారత శక్తి ): ఈనెల 17న కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉ.10 గం.లకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత గారి అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం(డి ఆర్ సి) నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటనలో తెలిపారు.

# గుత్తి కోయ బడి పిల్లలకు బ్యాగుల పంపిణీ





ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి): మండల తోగు గుత్తి కోయ గూడెంలోని విద్యార్థులకు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ బ్యాగులు పంపిణీ చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మండల తోగు గుత్తి కోయ గుంపును మంగళవారం సందర్శించి. గుత్తి కోయ పెద్దల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున పస్ర సర్కిల్ పరిధిలోని గుత్తి కోయ విద్యార్థులకు పస్ర సిఐ ఆధ్వర్యంలో స్కూలు బ్యాగ్ లు పంపిణీ చేయాలని దానితో పాటు గుత్తి కోయ గుంపు అటవీ శాఖ పరిధి లో ఉన్నందున వాటికి పూర్తి స్థాయిలో రోడ్డు వేయలేమని, కానీ రాకపోకలకు వీలుగా ఉండేలా మట్టి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వీలైనన్ని సోలార్ లైట్ లు కూడా పెట్టిస్తామని హామీ ఇచ్చారు. గుత్తి కోయ ప్రజలు ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వచ్చి నందున వారికి కులం సర్టిఫికెట్ లు జారీ చేసే అంశం తమ పరిధిలో లేదని, అయినప్పటికీ ప్రభుత్వం దృష్టికి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. నేడు మెగా జాబ్ మేళా - 2026 ను గుత్తి కోయ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇవే కాక వారికి ఎప్పుడూ ఎటువంటి సహాయం కావలసి వచ్చినా స్థానిక ఎస్సై, సిఐ లను సంప్రదించాలని తెలిపారు.అనంతరం విద్యార్థులకు స్కూలు బ్యాగుల తో పాటు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు. మండల తోగు పాఠశాల ఆవరణలో ఎస్పీ , డీఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్,తాడ్వాయి ఎస్సై జగదీష్, పస్ర ఎస్సై తాజుద్దీన్, నార్లపూర్ ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు.

# ములుగు డివిజన్‌కు ఎమర్జెన్సీ ప్రత్యేక వాహనం




ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి):విద్యుత్ వినియోగదారులకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో ములుగు డివిజన్ కు మంజూరైన ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్‌టీ) ప్రత్యేక వాహనాన్ని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. భిక్షపతి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలు, బ్రేక్‌డౌన్ పరిస్థితులు, నిర్వహణ పనులు, దెబ్బతిన్న డీటీఆర్‌ల తరలింపు, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అత్యవసర సేవలను మరింత వేగంగా అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు.ములుగు డివిజన్ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, వినియోగదారుల సంతృప్తిని పెంపొందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి. నాగేశ్వరరావు డివిజనల్ ఇంజనీర్, ఎన్. వేణుగోపాల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, మహేందర్ ఏఈ కమర్షియల్, కృష్ణారావు ఏఈ టెక్నికల్తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేగొండలో అమ్మ మాట -అంగన్వాడి బాట.



రేగొండ, జూన్16 (భారత శక్తి): అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం వేళ అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమాలను అంగన్వాడి కేంద్రాల టీచర్లు చేపట్టారు. రేగొండ మండల మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్లు పిల్లలు తల్లులు సమావేశమయ్యారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, అంగన్వాడి కేంద్రాలు విద్యా ప్రారంభ దశకు బంగారు భవిష్యత్తుకు నిలయాలుగా ఏర్పాటుచేసిన అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి కేంద్రాల టీచర్లు కే రజిత, టి విమలాదేవి, పి సుజాత, బండి ఉమామహేశ్వరి, ఎడెల్లి సునీత పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు కిశోర బాలికలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**-మహిళాభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**-భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ**




భారత శక్తి, జూన్ 16(యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అపుడే మహిళలకు సమ ప్రాధాన్యం దక్కుతుందని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో మునుకుంట్ల నర్సమ్మ అధ్యక్షతన సమాఖ్య మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ మాట్లాడుతూ చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నేడు దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎక్కడ చూసినా మహిళలపై లైంగిక దాడులు, హింస, వరకట్నం చావులు రోజురోజుకు పెరుగుతున్నాయని, మహిళల కోసం ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై దాడులు మాత్రం ఆపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం వల్ల పేదవారికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని దేశంలో ఇప్పటికీ 80 కోట్ల మందికి ఆహార పంపిణీ చేయడం జరుగుతుందంటే పేదరికం యొక్క తీవ్రత అర్థమవుతుందని అన్నారు. అనంతరం భారత జాతీయ మహిళా సమాఖ్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమాఖ్య గౌరవ అధ్యక్షురాలుగా మునికుంట్ల నరసమ్మ, అధ్యక్షురాలుగా ఆరె పుష్ప, ఉపాధ్యక్షురాలుగా ఉగ్గు ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శిగా గడ్డం యాదమ్మ, సహాయ కార్యదర్శిగా గౌటి రాజేశ్వరి, కోశాధికారిగా ఆలేటి గంగమ్మలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుండు మమత, కొన్నె లక్ష్మి, బొజ్జ రేణుక, కొన్నె ముత్తమ్మ, దొమ్మాట జయమ్మ, గౌటి రాజేశ్వరి, వేముల శ్రావణి, బండి లావణ్య, రాచకొండ భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి, భువనగిరి భాగ్యమ్మ, స్వర్గం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక

వై ఎస్ ఆర్ కడప,జూన్ 16(భారత శక్తి ): ఈ నెల 17 వ తేదీన బుధవారం కలెక్టరేట్ లో జరగనున్న డీఆర్సీ సమావేశంలో పాల్గొనే నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత జిల్లాకు చేరుకున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ లో జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో మంత్రి సవిత పాల్గొననున్నారు.ఇందుకోసం ఇప్పటికే ఆమె జిల్లాకు చేరుకున్నారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు మంగళవారం రాత్రి చేరుకున్నారు. అక్కడ రాత్రి బస చేశారు.
బుధవారం ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకూ సందర్శకులు, కూటమి నాయకులు, కార్యకర్తలను కలవనున్నారు. అనంతరం కలెక్టరేట్ లో జరిగే డీఆర్సీ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు రోడ్డు మార్గంలో శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండకు మంత్రి సవిత బయలుదేరనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం వెల్లడించింది.

# ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీన సామగ్రి భద్రతపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**




కడప, జూన్ 16(భారత శక్తి ): ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వస్తు సామగ్రి భద్రత కోసం జిల్లాలో చేపట్టిన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.మంగళవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్రక్కుఅ హైకోర్టు జ్యూడిషియల్ రిజిస్ట్రార్ ఎస్. కమలాకర రెడ్డి సంబంధిత న్యాయమూర్తులతో కలిసి ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) చట్టం కింద స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు, నిషేధిత వస్తువుల భద్రత కోసం జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న శాశ్వత నిల్వ కేంద్రాల నిర్మాణ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై జిల్లాలో ఎన్‌డీపీఎస్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వస్తువుల తాత్కాలిక, శాశ్వత భద్రతా ఏర్పాట్లు, అందుబాటులో ఉన్న భద్రతా సదుపాయాలు, నిర్మాణ పనుల పురోగతిపై రాష్ట్ర హైకోర్టు జ్యూడిషియల్ రిజిస్ట్రార్ కు వివరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సామగ్రిని భద్రపరిచేందుకు ఒక భవనాన్ని ఏర్పాటు చేసేందుకు తాజాగా భూమి పూజచేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు.ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. అందులో మౌలిక సదుపాయాలు, సామగ్రి నిల్వ, భద్రతా చర్యలపై జిల్లా పోలీసు యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. అంతకు ముందు వీసీలో హైకోర్టు రిజిస్ట్రార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న నిషేధిత పదార్థాల భద్రత కోసం ప్రతి జిల్లాలో శాశ్వత నిల్వ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత భవనాల నిర్మాణ పనుల పురోగతి, తాత్కాలిక నిల్వ సదుపాయాలు, భద్రతా చర్యలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని జిల్లాల్లో శాశ్వత నిల్వ కేంద్రాల నిర్మాణాన్ని వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సమావేశంలో సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కలెక్టరేట్ ఏవో గంగయ్య, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం




**పిడుగురాళ్ల,(భారత శక్తి)** :ఐసిడిఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్టు పరిధిలో గల లెనిన్ నగర్ -1 అంగన్వాడీ కేంద్రం లో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడుగురాళ్ల యూనిట్ సిడిపిఓ రాజేశ్వరి తో పాటు సూపర్వైజర్లు ఎస్. నాగమణి, శ్రీదేవి, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, పద్మ, ఆనంద, సరళ, వెంకయమ్మ, హసీనా, అంగన్వాడి పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతమైనా అక్షరాస్యతలో ముందంజ

**- విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ : మంత్రి సీతక్క**






ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 16 (భారత శక్తి) : వెనుకబడిన, అటవీ ప్రాంత జిల్లాగా పేరొందిన ములుగు జిల్లా విద్యా రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యాన, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి హాజరై విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లా నిరక్షరాస్యత అధికంగా ఉన్న వెనుకబడిన జిల్లా అయినప్పటికీ జిల్లా అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితంగా ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 99.30 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మొదటి స్థానం, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో 50 సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.కరోనా కాలం నుంచి ఇప్పటి వరకు మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిళ్లు తదితర సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలుస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మారుమూల గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో సేవా, సహాయ కార్యక్రమాలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం రాష్ట్రంలో మహిళా అక్షరాస్యతకు కొత్త దిశానిర్దేశం చేస్తోందన్నారు. చదువురాని 12 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులను గుర్తించామని, మొదటి విడతగా 6 లక్షల మందికి లిటరసీ పరీక్షలు నిర్వహించగా 83.33 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. ఇప్పుడు మరో 6 లక్షల మందిని పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని, భవిష్యత్తులో వారందరినీ పదో తరగతి పరీక్షలకు కూడా సిద్ధం చేసే కార్యాచరణ చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యత లేకుండా ప్రతి మహిళను అక్షరాస్యత వైపు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కష్టపడి చదవాలని, విద్యను కేవలం బట్టీ పట్టే విధంగా కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా అర్థం చేసుకుని నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని తెలిపారు.విద్యార్థులకు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తే విద్యాభ్యాసంపై మరింత దృష్టి పెట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో విద్యా అభివృద్ధికి సహకరించే సంస్థలు మరింత ముందుకు రావాలని కోరుతూ, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి ముందుకొచ్చిన రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, డీఐఈఓ వీరేంద్ర కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు చంద్రమౌళి, గణేష్, ఇతర సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్య భాగ్యం..!!

**- ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి**

**- గండికోట లో ఉత్సాహవంతంగా సాగిన పర్యాటక యోగాంధ్ర కార్యక్రమం**



జమ్మలమడుగు, జూన్ 16(భారత శక్తి ): యోగా తోనే సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. 12 యోగాంధ్ర పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం పర్యాటక యోగా థీమ్ తో గండికోట చారిత్రక పర్యాటక క్షేత్రంలో జిల్లా పర్యాటక, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో వేలాది మంది పౌరులతో యోగా గురువులు యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్,జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. -ఈ సందర్భంగా విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో ఎందరో మునులు,ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు.మానసిక సమస్యలకు,శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా ప్రాముఖ్యత,విశిష్టతను విస్తృతం చేస్తూ జూన్ 7 నుండి నుండి జూన్ 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం "యోగాంధ్ర క్యాంపెన్ -2025" ను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో కూడా యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు పౌరులకు యోగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పర్యాటక యోగ థీమ్ లో భాగంగా ఈ రోజు అత్యంత చారిత్రాత్మక ప్రదేశం అయిన గండికోట పర్యాటక క్షేత్రంలో నిర్వహించడం సంతోషించ దగ్గ విషయం అని,ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లాకే గర్వకారణం అన్నారు. "హ్యాపీ ఆంధ్రప్రదేశ్ - హెల్తీ ఆంధ్రప్రదేశ్" అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో యోగాంధ్ర పేరుతో నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య భాగ్యాన్ని కల్పించాలనే ఉద్దేశ్యం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని మోటివేషనల్ ప్రోగ్రామ్ గా నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగాసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో ఒక దిన చర్యగా అలవర్చుకోవాలన్నారు.యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు.ఈ రోజు పర్యాటక యోగా కార్యక్రమాన్ని జిల్లా లోని సుప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన గండికోట లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.గండి కోట జిల్లాలోనే అత్యంత సుభిక్షమైన ప్రాంతం అని,ఇక్కడ ప్రవహించే పెన్నానది పుణ్యదాయకమైనదన్నారు. అందుకే ఈ జమ్మలమడుగు నియోజకవర్గ ప్రాంతం అన్ని రకాల వనరులతో రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రగతికి మైలురాయిగా విలసిల్లుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ను సుభిక్షం చేసే దిశగా అడుగులేస్తోందన్నారు. బనకచర్ల గోదావరి ప్యాకేజీ ద్వారా మన రాయలసీమకు నీరు అందిస్తే ఇక్కడి రైతాంగానికి,పారిశ్రామిక రంగానికి అంతకంటే భాగ్యం ఇంకొక్కటి ఉండదన్నారు. అత్యంత చారిత్రక వైభవం ఉన్న గండికోట ప్రాంతం పెన్నా నది తీరంలో సుభిక్షమైన వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు, పారిశ్రామిక వాడలకు ప్రత్యేక ఆకర్షణగా వెలుగిందుతోందన్నారు. సోలార్,వ్యాపార,పారిశ్రామిక రంగాలతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతానికి భవిష్యత్తులో ప్రపంచస్థాయి లో విశిష్టమైన గుర్తింపు లభిస్తుందని ఆకాంక్షించారు. పర్యాటక మ్యాపులో ఇప్పటికే ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించిన గండికోట పర్యాటకంగా మరిన్ని అభివృద్ధి పనులతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచనుందన్నారు. ఈ యోగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ స్వీయ బాధ్యతగా స్వీకరించి సామాజిక ఆరోగ్య పరిరక్షణకు పాటు పడాలన్నారు.ప్రతి ఇంటి లోనూ ప్రతి గ్రామంలోనూ ప్రతి మండలంలోనూ ప్రాధాన్యతతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ యోగాంధ్ర మాసోత్సవాల్లో నేర్చుకున్న యోగా ఆసనాలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి నిత్య జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకొని జూన్ 21వ తేదీ వరకు జిల్లా యంత్రాంగం,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్ డి ఓ శిరీష,జెడ్పి సీఈఓ సుబ్రహ్మణ్యం,డిఎంహెచ్ఓ డా. నాగరాజు,ఆయుష్ నోడల్ అధికారి రవికుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్, తహశీల్దార్ సాయినాథ్ రెడ్డి, జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, గండికోట గ్రామ ప్రజా ప్రతినిధులు ఈశ్వర్, జిల్లా అధికారులు,ఆయుష్ సిబ్బంది, పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, పెద్ద ఎత్తున మహిళలు,యువత పాల్గొన్నారు.

# విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతం -వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు

**-టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16. (భారత శక్తి) 11 కేవీ, 33 కేవీ ఫీడర్లలో ట్రిప్పింగ్‌లను సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు ప్రస్తుత విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు . మంగళవారం నిర్మల్ అధికారులతో సీఎండీ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమీక్ష సమావేశంలో సీఎండీ మాట్లాడుతూ అవసరమైన చోట మధ్యంతర విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు లైన్‌లలోని లోపాలు సరిదిద్దాలని అన్నారు. నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్ ఉపవిభాగాల సాంకేతిక, వాణిజ్య పనితీరు సూచికలను పరిశీలించి, అవసరమైన చోట పనితీరు మెరుగుదలకు సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన హెచ్‌టీ, ఎల్‌టీ లైన్ విస్తరణలు , అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు.డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్) వైఫల్యాలను తగ్గించేందుకు అవసరమైన చోట మధ్యంతర స్తంభాలు ఏర్పాటు చేయడం, అధిక లోడ్ ఉన్న ప్రాంతాల్లో స్పేసర్లు అమర్చడం, ఓవర్‌లోడ్ అయిన డీటీఆర్‌లను మార్చడం, అలాగే ప్రమాదకర ప్రాంతాల్లోని 11 కేవీ ఫీడర్లపై లైట్నింగ్ అరెస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను తగ్గించాలని ఆదేశించారు.
విద్యుత్ పనులు నిర్వహించే సమయంలో ఫీల్డ్ సిబ్బంది తప్పనిసరిగా నిర్దేశిత భద్రతా పరికరాలను ఉపయోగించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించాలని సూచించారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను నమోదైన తేదీ నుంచి రెండు నెలల వ్యవధిలోపు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సాంకేతిక ప్రమాణాల పాటింపు, వాణిజ్య పనితీరు మెరుగుదల, వినియోగదారుల సంతృప్తి పెంపే సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో నిర్మల్ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్, నిర్మల్ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), నిర్మల్ టౌన్ మరియు నిర్మల్ రూరల్ ఉపవిభాగాల ఆపరేషన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ (యూజీ)-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**-జిల్లాలో 10 కేంద్రాల్లో హాజరుకానున్న 3,148 మంది అభ్యర్థులు**

**-అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**



కడప, జూన్ 16(భారత శక్తి ): జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో "నీట్" పరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు.జూన్ 21న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న ఈ పరీక్షకు వైఎస్సార్ కడప జిల్లాలో మొత్తం 3,148 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో కడప పట్టణ పరిధిలో 2,386 మంది, ప్రొద్దుటూరు పరిధిలో 762 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని కడపలో 8 కేంద్రాలు, ప్రొద్దుటూరులో 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడపలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 418 మంది, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో 408 మంది, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 360 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. వైఆర్‌జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాల, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ పురుషుల కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో 240 మంది చొప్పున పరీక్షకు హాజరుకానున్నారన్నారు.అలాగే ప్రొద్దుటూరులోని యోగి వేమన విశ్వవిద్యాలయం వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అత్యధికంగా 528 మంది, ఏబీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 234 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారన్నారు.పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 264 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల ప్రవేశం, బయోమెట్రిక్ ధృవీకరణ, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, జామర్లు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్లు, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని, నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక గదులు, స్క్రైబ్ సౌకర్యం, అదనపు సమయం వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన అనంతరం ఓఎంఆర్ షీట్ల సీలింగ్, భద్రపరిచే ప్రక్రియ, పోస్టల్ డిస్పాచ్, గోప్య పరీక్షా సామగ్రి రవాణా తదితర అంశాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు.నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన వైద్య విద్య ప్రవేశ పరీక్ష కావడంతో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పరీక్షను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకుని అవసరమైన ధ్రువపత్రాలతో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో తల్లిదండ్రులు, బంధువులు గుమికూడకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, అభ్యర్థులు ముందుగానే ప్రయాణం ప్రారంభించాలని సూచించారు.పరీక్షా సామగ్రి రవాణా, భద్రత, కేంద్రాల పర్యవేక్షణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరించినా, పరీక్ష నిబంధనలను ఉల్లంఘించేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కడప, ప్రొద్దుటూరు సిటీ కో ఆర్డినేటర్స్ మునీష్ మీనా, జయచంద్రా రెడ్డి, పోలీసు, రెవెన్యూ, ఏపీఎస్పీడిసిఎల్, మెడికల్, లేబర్, డిసేబుల్, పోస్టల్ తదితర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారత్ లో ఇంధనం ధరలు తగ్గించాలి

**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు- ధనుంజయ నాయుడు**



సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి)జూన్ 16: అమెరికా ఇరాన్ శాంతి ఒప్పందం కుదరడంతో యుద్ధం విరమణ ప్రకటించడం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గాయని అందువల్ల తక్షణమే దేశములో పెట్రోలు గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించి పేద ప్రజలపై మోపిన భారాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో యుద్ధం పేరుతో లేదా ఆ వంకతో దేశంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పైశాచిక ఆనందం అనుభవించిందని అన్నారు. ఇప్పుడు శాంతి ఒప్పందం అమలులోకి రావడం వల్ల క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గాయని మార్చిలో బ్యారల్ ధర 118 డాలర్లు ఉండగా నేడు 84 డాలర్లకు పడిపోయిందని అంటే దాదాపు 30 శాతం ధర తగ్గిందని తెలిపారు.ఇప్పుడు గాని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచకపోతే ఆ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలకు తీరని ద్రోహం చేసిన ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోతుందని అన్నారు.2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలుకొని ఈనాటి వరకు రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు 100 రకాల చర్యలు చేపట్టి భంగపడి దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాసి నల్ల చట్టాలను వాపస్ తీసుకున్న విషయాన్ని దేశ ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు.రైతులకు ద్రోహం వల్లనే 400 సీట్లు రావాల్సిన బిజెపికి 240 సీట్లు మాత్రమే వచ్చాయని భవిష్యత్తులో మరిన్ని సీట్లు తగ్గి ఆ ప్రభుత్వశీ అధికార కోల్పోతేనే ఈ దేశంలో సామాన్యుడి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న విషయాన్ని ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీకి వస్తున్న స్పందన వల్ల అర్థమవుతుందని రాజస్థాన్లో ఒక రాజకీయ పార్టీ వాళ్ళు కాక్రోచ్ కార్యకర్తలపై నాయకులపై దాడి చేస్తే తిరిగి వాళ్ళు ప్రతిదాడి చేస్తే రోడ్ల వెంట పరుగులు పెట్టుకుంటూ వెళ్లారని ఇది దేశ ప్రజల గమనిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసిన విధంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించి నైతిక విలువలు కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు.

# గీతంలో ప్రాజెక్టు అసోసియేట్ అవకాశం

### పరిశోధనా ప్రాజెక్టు కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రధాన పరిశోధకురాలు



పటాన్‌చెరు జూన్ 16 భారత శక్తి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వారి అడ్వాన్స్డ్ రీసెర్చ్ గ్రాంట్ (ఏఆర్జీ) పథకం ద్వారా నిధులు సమకూర్చే ఒక ప్రతిష్ఠాత్మక పరిశోధన ప్రాజెక్టు కింద ప్రాజెక్ట్ అసోసియేట్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'టమాటా మొక్కల వ్యాధికారకాలను ఎదుర్కోవడానికి నియంత్రిత శిలీంధ్రనాశక పంపిణీ కొరకు ప్రేరక-ప్రతిస్పందన జీవఅనుకరణ సిలికా-చిటోసాన్ నానో వాహకాలు' అనే శీర్షికతో ఈ పరిశోధన ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. అధునాతన నానోటెక్నాలజీ ఆధారిత పరిష్కారాల ద్వారా మొక్కల వ్యాధుల నిర్వహణ కోసం వినూత్నమైన, సుస్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన ప్రాజెక్టు గీతం హైదరాబాదు ప్రాంగణంలో, ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ టి.స్వరూప రాణి, సహ-ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ గౌసియా బేగం పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, వ్యవసాయ శాస్త్రాలు, బయోకెమిస్ట్రీ, నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ లేదా సంబంధిత విభాగాలలో ఎమ్మెస్సీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. మొక్కల శిలీంధ్ర వ్యాధికారకాలను నిర్వహించడం, నానోమెటీరియల్ సంశ్లేషణ, లక్షణాల నిర్ధారణ, గ్రీన్ హౌస్ ప్రయోగాలు, మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్ లలో అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం ప్రారంభంలో ఒక ఏడాదికి ఉంటుందని, సంతృప్తికరమైన పనితీరు, ప్రాజెక్టు అవసరాలకు లోబడి, గరిష్ఠంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందని స్పష్టీకరించారు. ఎంపికైన అభ్యర్థికి, తొలి ఏడాది నెలకు 30 వేల రూపాయల ఫెలోషిప్ తో పాటు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లభిస్తుందన్నారు. సిలికా-చిటోసాన్ ఆధారిత నానో క్యారియర్ల అభివృద్ధి, లక్షణాల నిర్ధారణ, శిలీంధ్రనాశక ఫార్ములేషన్ అధ్యయనాలు, శిలీంధ్రనాశక సామర్థ్య మదింపు, వ్యాధికారక సంబంధిత పరిశోధనలు, వ్యాధి నియంత్రణ వ్యూహాల గ్రీన్ హౌస్ మూల్యాంకనంలో ప్రాజెక్టు అసోసియేట్ చురుకుగా పాల్గొనాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇటీవలి బయోటా, వారి పరిశోధనా ఆసక్తులు, సంబంధిత అనుభవాన్ని వివరిస్తూ ఒక సంక్షిప్త లేఖతో పాటు విద్యా సర్టిఫికెట్ల నకళ్లను డాక్టర్ స్వరూప రాణి ఈమెయిల్ stirupaa@gitam.eduÂ£", ఈనెల 22వే తేదీలోగా పంపాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, ఆన్ లైన్ ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన పరిశోధకురాలిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

# రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనపై ముఖ్యమైన సమీక్షా సమావేశం

జనగామ(భారత శక్తి)జూన్ 16: రోడ్డు భద్రత, యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.



**పాఠశాల బస్సుల్లో భద్రత:**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలలు తగిన జాగ్రత్తలు పాటించాలి. విద్యార్థుల భద్రత అత్యంత ముఖ్యం. ప్రతి పాఠశాల బస్సుకు తప్పనిసరిగా ఒక హెల్పర్ ఉండాలి మరియు బస్సు లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

**- రోడ్ల మరమ్మతులు:**

బచ్చన్నపేట నుండి చేర్యాలకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిన్నందున, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టి, సరైన రవాణా సౌకర్యం కల్పించాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు.

**- మాదకద్రవ్యాల నియంత్రణ:**

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, పాఠశాలల పరిసర ప్రాంతాల్లో (100 మీటర్ల పరిధిలో) సిగరెట్లు, గుట్కాలు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**- ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు:**

ప్రైవేట్ పాఠశాలల బస్సులన్నీ తప్పనిసరిగా ఫిట్‌నెస్ నిబంధనలు పాటించాలని మరియు డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా అవలంబించాలని ?డీసీపీ రాజమహేందర్ నాయక్ స్పష్టం చేశారు.

ఎవరైనా యువకులు లేదా విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడి ఉంటే, ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. వారి వివరాలను గోప్యంగా ఉంచి, మంచి వాతావరణంలో కౌన్సిలింగ్ ఇప్పించి, వారిలో మార్పు తీసుకువచ్చే బాధ్యతను పోలీస్ శాఖ తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**- బ్లాక్ స్పాట్ల గుర్తింపు:**

యశ్వంతాపూర్ ఎల్లమ్మ గుడి దగ్గర మరియు టీజీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల సమీపంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో చర్చించిన విధంగా వీటికి సంబంధించిన అంచనాలను (ఎస్టిమేషన్స్ ) సిద్ధం చేసి, రానున్న రోజుల్లో అక్కడ ప్రమాదాల నివారణ పనులను పూర్తి చేస్తామని ఆర్ టి ఏ ? మెంబెర్ చిలువేరు అభి గౌడ్ తెలిపారు.

**- టోల్ గేట్ సమస్యలు:**

సింగరాజుపల్లి టోల్ గేట్ వద్ద వీధి దీపాలు (లైట్స్ ) పనిచేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

**- జాతీయ రహదారి అంబులెన్స్ సేవలు:**

జాతీయ రహదారుల యాజమాన్యం అంబులెన్స్ వాహనాలను సరిగ్గా నిర్వహించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. హైవే అంబులెన్స్‌లలో నర్సులు మరియు ఏ ఎన్ ఎం లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. చీనా× కి ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ, ప్రజల భద్రత మరియు రోడ్ల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని మరియు కరెక్ట్ గా లేకపోయినా తప్పులు చూపిస్తున్న వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతుల కన్నీళ్లపై కాంగ్రెస్ పాలన సాగుతోంది.

- **వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది**
- **గన్నీ బ్యాగులు లేవు.. లారీలు లేవు.. రైతుకు దిక్కులేని దుస్థితి**
- **ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపుకు కుట్ర జరుగుతోంది..వారి కుట్రలను తిప్పికొట్టాలి.**
- **ఎన్నికల సంఘం బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారింది**
- **అర్హుల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కార్యకర్తలదే**
- **చేర్యాలలో నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి దిశానిర్దేశం**



జనగామ(భారత శక్తి)జూన్ 16: చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుక గార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతాంగ సమస్యలు, కేంద్ర ఎన్నికల సం ఘం చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియ, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం తదితర అంశాలపై కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా పాయింట్స్ గత రెండు నెలలుగా రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలు ప్రక్రియలో గన్నీ బ్యాగుల కొరత, ధాన్యం తరలిం పునకు లారీల లభ్యత లేకపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.లారీలు అందుబాటులో లేక రైతులు సొంతంగా ట్రాక్టర్లలో ధాన్యాన్ని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని, కాంగ్రెస్ పాలనలో రైతాంగాన్ని అగచాట్లకు గురిచేస్తు న్నారని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు, ప్రజాప్రతిని ధులు నిరంతరం అధికారులతో సమన్వయం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చేర్యాల ప్రాంతంలోని రైస్ మిల్లులు వడ్లు తీసుకోకపోవడంతో రైతు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, సకాలంలో యూరియా, విత్తనాల సరఫరాకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తు చేశారు. వానాకాలానికి ముందే ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, కాలువ ల



పునరుద్ధరణ పనులు చేపట్టి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. పంట చేతికొచ్చిన తర్వాత కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాని దేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా చేర్యాల ప్రాంతంలో గులాబీ జెండా ఎగిరిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు.జూన్ 25 నుంచి చేపట్టనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పేరుతో ఓట్ల తొలగింపుకు పెద్ద కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం బీజేపీ చేతిలో పావుగా మారిందని, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రక్రియ సాగుతోందని విమర్శించారు. ముస్లింలు, వలస కార్మికులు, గ్రామాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టణ వాసుల ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించి తొలగింపు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ డిజిటల్ విధానంలో జరిగే ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యక ర్తలు అప్రమత్తంగా ఉండి అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలని సూచించారు.ప్రతి బూత్‌లో ఇద్దరు చొప్పున క్రియాశీలక కార్యకర్తలను గుర్తించి వారికి సభ్యత్వ నమోదు, ఓటర్ల జాబితా పరిశీలనపై పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలు పునిచ్చారు.పార్టీపై ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరినీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములను చేసి ఉద్యమంలా విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

# చైతన్యపురిలో పోలీస్ అభ్యర్థుల మహా ధర్నా



ఎల్బీనగర్, జూన్ 16 (భారత శక్తి): పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంపుతో పాటు పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, 19/20 పే స్కేల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాల వయోపరిమితి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా ధర్నాలో పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు, నిరుద్యోగ యువత పాల్గొని సంఘీభావం తెలిపారు.

# అతి త్వరలో ముత్తంగిలో అంబేద్కర్ భవన నిర్మాణం..

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు జూన్ 16 భారత శక్తి త్వరలో ముత్తంగి గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మించబోతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.



మంగళవారం ముత్తంగి గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని ఎంక చెరువు సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలానికి పరిశీలించారు. గ్రామ ప్రజలందరి ఆమోదంతో 20 గజాల స్థలంలో అన్ని వసతులతో భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండిఏ డిఇ రామారావు, గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# కనిపించకుండా పోయిన బంగారం బ్యాగ్ దొరికింది..



మల్కాజిగిరి, జూన్ 16 భారతశక్తి: కనిపించకుండా పోయిన బంగారం ఉన్న బ్యాగ్ దొరికింది. ట్రైన్ దిగే సమయంలో మరచిపోయిన బంగారం ఉన్న బ్యాగును నిజాయితీగా తిరిగిచ్చిన వ్యక్తిని పోలీసులు అభినందించారు. ఈ ఘటన మల్కాజిగిరి పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలిస్టేషన్ పరిధిలో నివసించే సంగం సూరిబాబు అనే వ్యక్తి వైజాగ్ నుండి ట్రైన్ లో వస్తున్నాడు. ఉదయం 7 గంటల ప్రాంతంలో మల్కాజిగిరి రైల్వేస్టేషన్ లో ట్రైన్ దిగాడు. తొందరలో బంగారం ఉన్న బ్యాగును స్టేషన్ లో మరచిపోయాడు. కొంతసేపటికి గుర్తురావడంతొ స్టేషన్ లో వెతికాడు. ఎంతకీ దొరకకపోవడంతో డయల్ 100 కి కాల్ చేసి కంప్లైంట్ చేశాడు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి క్రైం పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా ఆటో డ్రైవర్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. జాన్ ఆటో డ్రైవర్ బంగారం ఉన్న బ్యాగును సేఫ్టీగా ఉంచి, బాధితులు వస్తే ఇద్దామని, లేకపోతే పోలీసులకు అప్పజేబుదామనుకున్నాడు. అప్పటికే పోలీసులు రావడంతో నిజాయితీగా 16 తులాల బంగారం ఉన్న బ్యాగును అప్పగించాడు. దానితో మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ జాన్ ను అభినందించారు..

# స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో ఒక్క ఎకరం ఎండిపోకుండా సాగు నీరు అందిస్తా..

- కరువు పరిస్థితులు ఏర్పడినా కాలువల ద్వారా గోదావరి జలాలు తీసుకువస్తా.
- గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్న..
- ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి. -తర్వాత అభివృద్ధి కోసం పని చేయాలి.
- రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం.
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ (భారత శక్తి) జూన్ 16: జఫర్ గడ్ మండలం తమ్మడపల్లి (జీ) గ్రామంలో హెల్త్ సెంటర్, సీసీ కెమెరాలు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా స్వయం ఉపాధి కూరగాయల నమూనా షెడ్డు, సీసీ రోడ్స్, వైకుంఠ రథం, రచ్చబండ వంటి అభివృద్ధి పనుల ప్రారంబొత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు, డిజే పాటలతో గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. దింతో మహిళలతో కలిసి కోలాటం ఆడి కాసేపు సందడి చేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్లాల్గొన్నారు. అనంతరం తీగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే తమ్మడపల్లి జీ గ్రామంలో పదవ తరగతిలో మండల టాపర్ గా బాసరలో సిటు సాధించిన గాదె శ్రీజ అభినందించి 10వేల రూపాయల బహుమతి ప్రకటించారు. అలాగే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, కరాటేలో డాక్టరేట్ సాధించిన క్రీడాకారులను శాలువాతో సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ్మడపల్లి (జీ) తీగారం గ్రామాలను అభివృద్ధి చెందిన గ్రామాల సరసన నిలిపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. తమ్మడపల్లి (జీ) గ్రామానికి బిటీ రోడ్డు వచ్చిందన్న, పాఠశాల హై స్కూల్ గా అప్ గ్రేడ్ అయిందన్నా, సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయన్న కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వచ్చాయని తెలిపారు. 2004 నుండి 2023వరకు ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్ళు ఎం చేశారో మీ అందరికీ తెలుసని అన్నారు. తమ్మడపల్లి జీ గ్రామానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని తెలిపారు. నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్క తమ్మడపల్లి జీ గ్రామంలోనే 2కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు



చేసుకున్నామని, అలాగే 32ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని వెల్లడించారు. ఇప్పటికే 20లక్షల సిసి రోడ్లు మంజూరు చేశానని నెల రోజుల్లో మరో 30లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని అలాగే మరో 6నెలలలో మరొక 50లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ నుండి తమ్మడపల్లి మీదుగా జనగామ వరకు బస్సు సర్వీస్ త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు జరుగుతున్న కొంత మంది తల తోక లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. గత ఎమ్మెల్యే పని తీరు ఎలా ఉంది, ప్రస్తుతం నా పని తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. నిజాయితీగా పని చేసేవాళ్లను, పనులు, పథకాలు, పదవులు అమ్ముకున్న వాళ్ళను ఒకేలా చూడవద్దని అన్నారు. నా 32ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్కరి దగ్గర అయినా పనులు ఇస్తాననో, పదవులు ఇస్తాననో, పథకాలు ఇస్తాననో ఒక్క రూపాయి తీసుకున్న ఇక్కడే నా పదవికి రాజీనామా చేసే వెళ్ళిపోతానని సవాల్ చేశారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అత్యధికంగా 1400 కొట్ల నిధులు మంజూరు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు కరువుతో వలస వెళ్లిన నియోజకవర్గం నేడు దేవాదుల ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక వరి, మొక్కజొన్న దిగుబడి సాధించిన నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అని తెలిపారు. వచ్చే వర్షాకాలం వరకు ప్యాకేజీ -6పనులు పూర్తి చేయించి తమ్మడపల్లికి గోదావరి జలాలు తీసుకువస్తానని హామీ



ఇచ్చారు. తీగారం గ్రామానికి 5వైపులా బిటీ రోడ్లు వేసింది కడియం శ్రీహరి అని తీగారం గ్రామంలో ఏ అభివృద్ధి జరిగిన అది కడియం శ్రీహరి ద్వారానే జరిగిందని వెల్లడించారు. తీగారం



గ్రామంలో ఇప్పటి వరకు కోటి 75లక్షలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలిపారు. కాలువలలో పూడిక తీసి తీగారం గ్రామ రైతులకు సాగు నీరు అందించినట్లు త్వరలోనే కాలువకు సిసి లైనింగ్ పూర్తి చేసి పూర్తిస్థాయిలో సాగు నీరు అందించనున్నట్లు వేల్లడించారు. కరువు పరిస్థితులు ఏర్పడినా నియోజకవర్గంలో ఏ ఒక్క ఎకరం ఎండిపోకుండా సాగు నీరు అందించి రైతుల పంటలను కాపాడే బాధ్యత నాదని పేర్కొన్నారు. తీగారం గ్రామంపై నాకు ప్రత్యేక ప్రేమ ఉందని గ్రామంలో సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, రోడ్లకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులి తీగారం గ్రామానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. కుండ నిండా అన్నం ఉన్నప్పుడే కడుపు నిండా పెట్టగలమని కావున పరిస్థితిని అర్థం చేసుకోవాలని అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు స్వప్న బ్రహ్మారెడ్డి, సంధ్యారాణి రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ రాజ్, హౌసింగ్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నబీల్ కాలనీ దశాబ్దాల కష్టాలకు మోక్షం

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతో రూ.18.25 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- రూ.16 కోట్లతో వ్యూహాత్మకంగా వరద కాలువ (నాలా) నిర్మాణం పూర్తి
- రూ.2.25 కోట్లతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన మాజీ మంత్రి
- చంద్రాయణగుట్ట - తుక్కుగూడ రహదారి విస్తరణకు రూ.85 కోట్లు.. త్వరలోనే టెండర్లు పూర్తి: సబితమ్మ వెల్లడి.

హైదరాబాద్ జూన్ 16(భారత శక్తి ): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్పల్లి నబీల్ కాలనీ ప్రాంతంలో ఏళ్ల తరబడి స్థానిక ప్రజలను పీడిస్తున్న డ్రైనేజీ, వరద నీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. స్వల్ప వర్షానికే జలమయమై, ఇళ్లలోకి నీరు చేరి కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తున్న ఈ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి భారీ నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.



### సబితమ్మ పట్టుదలతోనే రూ.16 కోట్ల వరద కాలువ పూర్తి

గతంలో నబీల్ కాలనీ ఎదుర్కొంటున్న ప్రధాన వరద ముంపు సమస్యను అధిగమించడానికి వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (రాచీణా) కింద కొత్తమానుకుంట నుండి నబీల్ కాలనీ వరకు ప్రత్యేక వరద కాలువ (నాలా) నిర్మాణానికి రూ. 10 కోట్ల నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే, పనులు సంపూర్ణంగా పూర్తి కావడానికి అదనంగా మరో రూ. 6 కోట్లు అవసరం కాగా.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆ అదనపు నిధులను కూడా ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. ప్రస్తుతం ఈ వరద కాలువ పనులు విజయవంతంగా పూర్తి కావడంతో కాలనీ వాసులకు వరద ముప్పు నుండి శాశ్వత ఉపశమనం లభించింది.

### రూ.2.25 కోట్లతో అంతర్గత మురుగునీటి వ్యవస్థ, రహదారులు

వరద నీటి సమస్యే కాకుండా, కాలనీల్లో అంతర్గత రాకపోకలు సులువుగా మారేందుకు, మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచడానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భూమిపూజ నిర్వహించారు. నబీల్ కాలనీ, కొత్తపేట ప్రాంతాలలో రూ. 2 కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అంతర్గత సిమెంట్ రహదారులు (జజ =శ్ఖుం), కాంక్రీట్ మురుగునీటి కాల్వల (=జజ ణత్ఖుఅఖుస్త్రవ) నిర్మాణ పనులను ఆమె అధికారికంగా ప్రారంభించారు. జల్పల్లి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఈ పనులన్నింటినీ అత్యంత నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు.

### ప్రజల కష్టాలు తీర్చడమే నా ప్రథమ ప్రాధాన్యత:

సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. నబీల్ కాలనీ ప్రజలు దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూశానని, వాటిని పరిష్కరిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆమె స్పష్టం చేశారు.

### త్వరలోనే రూ.85 కోట్లతో శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ

ప్రాంతీయ అనుసంధానాన్ని, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేలా శ్రీశైలం రహదారి విస్తరణ పనులకు కూడా ఆమోదం లభించిందని సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. చంద్రాయణగుట్ట నుండి తుక్కుగూడ వరకు రూ. 85 కోట్లతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం చివరి దశకు చేరిందని, అత్యంత త్వరలోనే ఈ నిర్మాణ పనులు సైతం ప్రారంభం కానున్నాయని తెలిపారు. జల్పల్లి ప్రాంత రూపురేఖలను మార్చేలా, ప్రజల రవాణా కష్టాలను తీర్చేలా ఈ రహదారి విస్తరణ ఉపయోగపడనుందని ఆమె పేర్కొన్నారు. ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారమే పరమావధిగా సాగుతున్న ఈ అభివృద్ధి సంకల్పంలో స్థానిక నాయకులు, మహిళా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని సబితా ఇంద్రారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ యార్డులో పరిశుభ్రత

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆదేశం

ఎల్బీనగర్, జూన్ 16 (భారత శక్తి): గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో చెత్త పేరుకుపోయినట్లు రైతులు, వ్యాపారులు సమాచారం అందించగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెంటనే స్పందించి పాలకవర్గం సభ్యులకు,అధికారులకు ఆదేశాలు జారీ చేసి పూర్తి స్థాయిలో క్లీన్ చేయించడం జరిగింది. మార్కెట్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడమే కాకుండా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు.



# హెడ్‌లైట్ల నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా!

- మల్కాజిగిరి పరిధిలో ప్రత్యేక డ్రైవ్
- ఒక్క రోజే 1,531 కేసులు.. రూ. 2.67 లక్షల ఫైన్




| S.No | Tr.PS/Div./Zone | High Beam / Dazzling/W/o Head Lights Violation | |
|---|---|---|---|
| | | Cases | Amount |
| 1 | MALKAJGIRI Tr. PS | 85 | 14300 |
| 2 | GOPALPURAM Tr. PS | 121 | 19700 |
| 3 | JAWAHARNAGAR Tr. PS | 49 | 9700 |
| 4 | TRIMULGHERRY Tr. PS | 237 | 43000 |
| 5 | ALWAL Tr. PS | 164 | 32500 |
| 6 | BEGUMPET Tr. PS | 224 | 43400 |
| | ZONE-I TOTAL | 880 | 162600 |
| 1 | LB NAGAR Tr. PS | 105 | 14400 |
| 2 | VANASTHALIPURAM Tr. PS | 120 | 23700 |
| 3 | UPPAL Tr. PS | 195 | 25500 |
| 4 | KUSHAIGUDA Tr. PS | 91 | 16500 |
| 5 | GHATKESAR Tr. PS | 140 | 24300 |
| | ZONE-II TOTAL | 651 | 104400 |
| | TRAFFIC ZONE – I & II TOTAL | 1531 | 267000 |

Sections:
High Beam Light & W/o Head lights (105, 106, CMVR/177)
Dazzling Light (R 432/177)

మల్కాజిగిరి, జూన్ 16: భారత శక్తి, రాత్రి వేళల్లో వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా హైబీమ్ లైట్లు, కళ్లు మిరుమిట్లు గొలిపే హై-ఇంటెన్సిటీ లైట్లు వాడటం, అసలు హెడ్‌లైట్లు లేకుండానే డ్రైవింగ్ చేయడంపై మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. రోడ్డు భద్రత, రాత్రి సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ జోన్-1, జోన్-2 పరిధిలో మంగళవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డిసిపి ట్రాఫిక్-×× పర్యవేక్షణలో అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఈ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొన్నారు.

**- భారీగా కేసులు.. జరిమానాలు**

ఈ ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. అనధికారిక లైట్లు, హైబీమ్ వినియోగం, హెడ్‌లైట్లు లేని వాహనాలపై ఒకే రోజు రికార్డు స్థాయిలో 1,531 కేసులు నమోదు చేశారు. ఉల్లంఘనదారులకు రూ. 2,67,000/- జరిమానా విధించారు. ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులు, వాణిజ్య సముదాయాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లు, విద్యా సంస్థల పరిసరాల్లో ప్రత్యేక బృందాలను మోహరించి ఈ తనిఖీలు నిర్వహించారు.

**- ప్రమాదాలకు కారణమవుతున్న లైట్లు**

వాహనాల్లో లైటింగ్ వ్యవస్థను సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిరంతరం హైబీమ్, మిరుమిట్లు గొలిపే లైట్లను వాడటం వల్ల ఎదురుగా వచ్చే డ్రైవర్ల కళ్లు బైర్లు కమ్మి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే రాత్రిపూట హెడ్‌లైట్లు లేకుండా నడపడం వల్ల కాలినడకన వెళ్లే పాదచారులకు, ఇతర వాహనదారులకు ముప్పు పొంచి ఉంటోందని హెచ్చరించారు. "వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, వాహన లైట్లను నిబంధనల ప్రకారమే ఉపయోగించాలి. సురక్షిత ప్రయాణం, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్‌ను పెంపొందించేందుకు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి ప్రత్యేక తనిఖీలను నిరంతరం కొనసాగిస్తారు." ట్రాఫిక్ విభాగం, మల్కాజిగిరి

# మేడిపల్లి హెచ్‌ఎండీఏ లేఅవుట్ ప్రీ-బిడ్ సమావేశానికి విశేష స్పందన

- ఉత్సాహంగా పాల్గొన్న 200 మందికి పైగా కొనుగోలుదారులు ఈ నెల 24న ఈ-వేలం




హైదరాబాద్, జూన్ 16: భారత శక్తి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) ఆధ్వర్యంలో ప్రతిపాదిత మేడిపల్లి లేఅవుట్‌కు సంబంధించి మంగళవారం ప్రాజెక్టు స్థలంలో నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశానికి కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సమావేశానికి 200 మందికి పైగా భావి బిడ్డర్లు హాజరై, లేఅవుట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**సందేహాల నివృత్తి**



సమావేశంలో పాల్గొన్న బిడ్డర్ల సందేహాలకు హెచ్‌ఎండీఏ అధికారులు, సాంకేతిక ప్రతినిధులు సమాధానాలు ఇచ్చారు. లేఅవుట్ ముఖ్యాంశాలను డిప్యూటీ కలెక్టర్ వై. సుదర్శన్ వివరించగా.. ప్రణాళికా అంశాలు, అభివృద్ధి ప్రతిపాదనలపై చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ. రవీందర్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. మేడిపల్లి లేఅవుట్ ప్రత్యేకతలపై కేపీఎంజీ ప్రతినిధి కళ్యాణ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**-ఈ-వేలం ప్రక్రియపై అవగాహన**

ఈ-వేలం నిర్వహణ, నమోదు విధానం, బిడ్డర్ల భాగస్వామ్య మార్గదర్శకాలను ఎంఎస్‌టీసీ ప్రతినిధి సిద్ధార్థ్ వివరించారు. లేఅవుట్ స్థలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన సాంకేతిక అంశాలను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సత్యప్రసాద్ వెల్లడించారు. ఈ నెల 24న (24.6.2026) జరగబోయే ఈ-వేలంపై కొనుగోలుదారులు తీవ్ర ఆసక్తి కనబరుస్తున్నారని, ఈ ముఖాముఖి చర్చా కార్యక్రమంతో వేలం ప్రక్రియపై స్పష్టత వచ్చిందని అధికారులు తెలిపారు.

# మరో వివాదంలో తాండూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం..!

- చేవెళ్ల ఉద్యోగి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉండడం పై సందేహాలు
- విలువైన రికార్డుల పరిశీలన పై చర్చ
- మీడియా ప్రతినిధులతో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ దురుసు వైఖరి?
- చార్జీల పెంపు, కార్యాలయ నిర్వహణపై డాక్యుమెంట్ రైటర్ల అసంతృప్తి






తాండూరు జూన్ 16 భారత శక్తి తాండూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరోసారి వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. చేవెళ్ల కార్యాలయానికి చెందిన ఉద్యోగి శ్రీనివాస్ యాదవ్ తాండూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రావడం, అక్కడ ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌తో కలిసి కొన్ని కీలక రికార్డులను పరిశీలించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం వికారాబాద్ జిల్లాలోని తాండూర్ పట్టణంలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గుట్టుచప్పుడు కాకుండా చేవెళ్ల పరిధికి చెందిన అధికారి(శ్రీనివాస్ యాదవ్)తాండూర్ కార్యాలయంలో ఏ అవసరంతో వచ్చారనే విషయం పై స్థానిక వర్గాల్లో చర్చలు సందేహాలు నెలకొన్నాయి. దీంతో తాండూర్ పట్టణం వ్యాప్తంగా ఈ చర్చ కొనసాగింది..ఈ సందర్భంగా కార్యాలయంలోని కొన్ని విలువైన రికార్డులను పరిశీలించినట్లు సమాచారం రావడంతో కొందరు మీడియా ప్రతినిధులు తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంకు చేరుకొని ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పై సందేహాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివిధ సేవల చార్జీల పెంపుపై ప్రజల నుంచి, డాక్యుమెంట్ రైటర్ల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోందని ఈ చార్జీల పెంపు వెనుక సంబంధిత ఉద్యోగి శ్రీనివాస్ యాదవ్ పాత్ర ఉందని ఆరోపణను ఉన్నట్లుగా సబ్ రిజిస్టర్ లను ప్రశ్నించారు. దీంతో మీడియా ప్రతినిధులతో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ దురుసుగా ప్రవర్తిస్తూ సమాధానాన్ని దాటవేశారు ఆ సమయంలో చేవెళ్ల ఉద్యోగి శ్రీనివాస్ యాదవ్ అక్కడి నుంచి ముఖానికి మాస్కు ధరించి కార్యాలయం నుంచి హడావిడిగా పరిగెత్తాడు.శ్రీనివాస్ యాదవ్ ని కూడా ప్రశ్నించుగా ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా పరిగెత్తాడు.ఇక కార్యాలయ నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై డాక్యుమెంట్ రైటర్లు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు., చేవెళ్ల అధికారికి తాండూర్ కార్యాలయంలో ఏం పని?" అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.దీనిపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని డాక్యుమెంట్ రైటర్లు స్థానిక ప్రజలు పేర్కొన్నారు. గతంలో శ్రీనివాస్ యాదవ్ పై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. ఈయన డిప్టేషన్ పై ఉండి కూడా రిజిస్ట్రేషన్లు చేశాడని ఆరోపణలు కూడా ఉన్నాయి

# అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ ఉక్కుపాదం..!

- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సాగిన ఇసుక దందా బట్టబయలు
- 15 ట్రాక్టర్ల స్వాధీనం..9 ట్రాక్టర్ల పై కేసు నమోదు విజిలెన్స్ దాడులతో పరారైన డ్రైవర్లు
- యాలాల-తాండూర్‌లో ఇసుక అక్రమ రవాణాకు చెక్
- సడెన్ ఆపరేషన్‌తో ఇసుక మాఫియాకు భారీ షాక్
- నేషనల్ హైవే, ఇందిరమ్మ ఇండ్ల ముసుగులో ఇసుక దోపిడీ



తాండూర్ జూన్ 16 భారత శక్తి వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ శాఖ కొరడా ఝులిపించింది. ఇందిరమ్మ ఇండ్లు, నేషనల్ హైవే పనుల పేరుతో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి మొత్తం 15 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డీజీ డి.ఎస్. చౌహాన్, హైదరాబాద్ రూరల్ ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు యాలాల, తాండూర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అడ్డుకున్నారు.విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న డ్రైవర్లు, కూలీలు ట్రాక్టర్లను అక్కడికక్కడే వదిలేసి పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 9 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన అధికారులు, మిగిలిన వాహనాల యజమానులు, నిర్వాహకుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నేషనల్ హైవే పనుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తాండూర్, యాలాల మండలాల్లో గత కొంతకాలంగా విస్తృతంగా కొనసాగుతున్న ఇసుక దందాపై విజిలెన్స్ శాఖ చేపట్టిన ఈ సడెన్ ఆపరేషన్‌తో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# 'మీ సురక్ష'తో సురక్షిత సమాజం

## - మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ 30 రోజుల పురోగతి నివేదిక




హైదరాబాద్ జూన్ 16 (భారత శక్తి ): ప్రజా భాగస్వామ్యం ద్వారా సురక్షితమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మీ సురక్ష" కార్యక్రమం విజయవంతంగా నెల రోజులు పూర్తి చేసుకుంది. గృహ సహాయకులు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు, అద్దెదారులు మరియు తాత్కాలిక నివాసితుల సమగ్ర సమాచార సేకరణ, ధృవీకరణే లక్ష్యంగా 2026 మే 16న ఈ గొడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో, కార్యక్రమం ప్రారంభించి నెల రోజులు పూర్తయిన సందర్భంగా జూన్ 16న 30 రోజుల పురోగతి నివేదికను కమిషనరేట్ విడుదల చేసింది.

**- విస్తృత ప్రచారం -- ముమ్మర గణన**

ఈ కార్యక్రమం కోసం పోలీస్ స్టేషన్ల పరిధులను కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెన్షియల్ అసోసియేషన్ల ప్రాతిపదికన 4,12,308 నివాస క్లస్టర్లుగా విభజించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్లలో కలిపి 580 ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. క్లస్టర్ల వారీగా రంగంలోకి దిగిన పోలీస్ సిబ్బంది ఇప్పటివరకు వివిధ వర్గాలకు చెందిన 48,024 మంది గృహ సహాయకులు, సహాయక సిబ్బంది వివరాలను నమోదు చేశారు. సేకరించిన సమాచారం ఆధారంగా సమగ్ర బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్, నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు.

**- క్షేత్రస్థాయిలో 175 పోలీస్ బృందాలు**

పురోగతి నివేదిక సమర్పణలో భాగంగా జూన్ 16న అన్ని హోదాల పోలీస్ అధికారులతో కూడిన 175 ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. నివాస ప్రాంతాలను సందర్శించి, స్థానికులతో ముఖాముఖిగా మాట్లాడి "మీ సురక్ష" సాధించిన పురోగతిని వివరించాయి. ఈ పర్యటనల్లో మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి, ఘూా స్వయంగా పాల్గొని పౌరులకు ప్రగతి నివేదికను అందించగా, డిప్యూటీ కమిషనర్స్ (ణజూం), అడిషనల్ ణజూం, అసిస్టెంట్ కమిషనర్స్ (ూజూం), ఇన్‌స్పెక్టర్లు సహా ఇతర అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల్లో చురుగ్గా పాల్గొన్నారు.



**ప్రధాన లక్ష్యాలు:**

**సమగ్ర డేటాబేస్:** ధృవీకరించబడిన గృహ సహాయకులు, సహాయక సిబ్బంది సమాచారంతో బలమైన డేటాబేస్ ఏర్పాటు.
**నేరాల నియంత్రణ:** ముందస్తు భద్రతా ముప్పుల గుర్తింపు, అవకాశం బట్టి జరిగే నేరాల తగ్గింపు.
**త్వరిత దర్యాప్తు:** పోలీసుల స్పందన సమయాన్ని తగ్గించడం, దర్యాప్తు సామర్థ్యాన్ని మెరుగుపరచడం.
**మహిళలు, వృద్ధులకు రక్షణ:** సమాజంలో హాని కలిగే అవకాశం ఉన్న మహిళలు, పిల్లలు, వృద్ధులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం.

**- రుతుపవనాల సన్నద్ధతపై అవగాహన**

భద్రతా పరిరక్షణతో పాటు, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని "సమన్వయ రుతుపవనాల సన్నద్ధత ప్రణాళిక"పై కూడా పోలీస్ బృందాలు ప్రజలకు అవగాహన కల్పించాయి. రహదారులపై నీరు నిలిచే ప్రాంతాలు, గుంతలు, తెరచి ఉన్న మ్యాన్‌హోళ్లు వంటి ప్రజా రక్షణకు భంగం కలిగించే సమస్యలను తక్షణమే నివేదించాలని, వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పౌరులను కోరాయి.
మరింత సురక్షితమైన, సంక్షేమ సమాజ స్థాపన కోసం కాలనీల నివాసితులు, సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ కమ్యూనిటీలు "మీ సురక్ష" కార్యక్రమానికి తమ నిరంతర సహకారాన్ని అందించాలని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పిలుపునిచ్చింది.



### 12 ఏళ్లుగా ల్యాబ్‌కే పరిమితమైన త్రిష సినిమా..

## ఇప్పుడు విడుదలకు రెడీ!

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ త్రిష గురించి ఎంత చెప్పినా తక్కువే. హారర్, కామెడీ, క్రైమ్, లేడీ ఓరియంటెడ్.. ఇలా ఏ జోనర్ అయినా తన మార్క్ నటనతో మెప్పిస్తూ దశాబ్దాలుగా అగ్రశ్రేణి హీరోయిన్‌గా రాణిస్తోంది. అయితే, ఇటీవల తమిళనాడు రాజకీయాల్లో జరిగిన కీలక మార్పులు, ముఖ్యంగా దళపతి విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరుణంలో.. విజయ్‌తో త్రిష రిలేషన్ గురించిన రూమర్స్ సోషల్ మీడియాలో ఏ రేంజ్‌లో వైరల్ అయ్యాయో మనందరికీ తెలిసిందే. ఈ పొలిటికల్, పర్సనల్ బజ్ వల్ల తమిళనాడు మార్కెట్‌లో త్రిష క్రేజ్ ఒక్కసారిగా పీక్స్‌కు చేరింది. ఇప్పుడు ఇదే క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు.. ఏకంగా 12 ఏళ్లుగా ల్యాబ్‌కే పరిమితమైన త్రిష పాత సినిమాను థియేటర్లలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్రిష, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నిర్మల్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'శతురంగ వెట్టై-2'. నిజానికి ఈ సినిమా షూటింగ్ 2014లోనే పూర్తయింది. కానీ ఆ సమయంలో నిర్మాతలకు ఎదురైన తీవ్ర ఆర్థిక సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ రిలీజ్ కాకుండా అటకెక్కింది. ఇన్నేళ్లపాటు ఈ సినిమాను ఎవరూ పట్టించుకోలేదు. కానీ, ప్రస్తుతం తమిళనాడులో త్రిషకు ఉన్న విపరీతమైన క్రేజ్, పొలిటికల్ కనెక్టివిటీ నేపథ్యంలో.. ఈ క్రైమ్ థ్రిల్లర్‌ను థియేటర్లలోకి వదిలితే కచ్చితంగా భారీ కలెక్షన్స్ రాబట్టవచ్చని చిత్ర బృందం గట్టిగా అంచనా వేస్తోంది. అందుకే 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 'శతురంగ వెట్టై-2'ను రిలీజ్ చేసేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

### స్టార్‌డమ్‌తో నాలో

## అహంకారం పెరిగింది

## - సమంత



స్టార్‌డమ్ మత్తులో తాను కూడా కొట్టుకుపోయానని, వరుస విజయాలు తనలో అహంకారాన్ని పెంచాయని ప్రముఖ నటి సమంత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనారోగ్య వల్ల ఇటీవల తీసుకున్న విరామం తన జీవితాన్ని, కెరీర్‌ను కొత్త కోణంలో చూసేలా చేసిందని వెల్లడించారు.

'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సమంత తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. "చిన్న పట్టణం నుంచి వచ్చిన ఓ అమ్మాయిగా స్టార్‌డమ్‌ను అనుభవించడం నాకు ఆశ్చర్యంగా అనిపించింది. ప్రేక్షకులు నా పేరును అరుస్తూ, నా సినిమాల కోసం ఎదురుచూడటం చూసి మరింత కష్టపడ్డాను. ఓ దశలో స్టార్‌డమ్ అనే ఆటకు బానిసయ్యాను.


ఏడాదిలో ఐదు సినిమాలు చేశాను. అవన్నీ హిట్లు కావడంతో నాకో 'గోల్డెన్ లెగ్' ఉందని అందరూ అనేవారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఉండాలనే ఒత్తిడిని నేనే నాపై పెట్టుకున్నా" అని చెప్పారు. "అప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఇంకా ఎక్కువ సినిమాలు చేయాలనుకునేదాన్ని. నటిగా నాకు ముగింపు ఉండదనుకున్నాను. అదే ఒక రకమైన అహంకారం. కానీ ఆ విరామం తర్వాత నా కెరీర్‌కూ ఓ ముగింపు ఉంటుందనే విషయాన్ని అర్థం చేసుకున్నా. అది నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చింది.
తిరిగి సినిమాల్లోకి వస్తే కొన్ని పాత అలవాట్లు మార్చుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నా" అని సమంత తెలిపారు. 2022లో తాను మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమంత వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న విడుదల కానుంది.

## పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన శ్రీముఖి



యాంకర్, నటి శ్రీముఖి తన పెళ్లి గురించి చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సమంత తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ... "ఈ సినిమా ప్రారంభమైనప్పుడు సమంత పెళ్లి జరిగింది. ఇప్పుడు సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ అయితే నా పెళ్లి కూడా జరగాలని కోరుకుంటున్నాను" అని నవ్వుతూ వ్యాఖ్యానించింది. సరైన పెళ్లి కొడుకు కోసం ఎదురుచూస్తున్నానని, దొరికిన వెంటనే పెళ్లి చేసుకుంటానని తెలిపింది. ఈ సందర్భంగా ప్రేక్షకులు, సినీ ప్రముఖులు చప్పట్లతో స్పందించగా, అభిమానులు సోషల్ మీడియాలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.
కొందరు "త్వరలో గుడ్ న్యూస్ చెప్పండి" అంటూ సరదా కామెంట్లు చేస్తున్నారు. కాగా, దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కించిన 'మా ఇంటి బంగారం' జూన్ 19న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీముఖ కీలక పాత్ర పోషించింది.

## విజయ్ దేవరకొండ సినిమాలో హాలీవుడ్ నటుడు




టాలీవుడ్‌లో హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటైన 'రణబాలి' నుంచి మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్ వచ్చేసింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ది మమ్మీ' సిరీస్‌లో ఇమ్‌హోటెప్ పాత్రతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆర్నాల్డ్ వోస్లూ భారతీయ సినిమా రంగంలోకి అడుగుపెడుతున్నట్టు అతని బర్త్‌డే సందర్భంగా చిత్ర బృందం ఈ సమాచారాన్ని వెల్లడించింది. చిత్రంలో ఆర్నాల్డ్ వోస్లూ అత్యంత క్రూరమైన నెగెటివ్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర పేరు 'సర్ థియోడర్ హెక్టర్' ఈ పాత్ర తీవ్రతను సూచిస్తూ చిత్ర బృందం ఆయనకు 'ది డెమోన్ ఆఫ్ డ్రాట్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌ను ఇచ్చింది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై-బడ్జెట్ యాక్షన్ డ్రామాను మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ సంగీత ద్వయం అజయ్-అతుల్ సంగీతం అందిస్తుండగా, నిరవ్ షా సినిమాటోగ్రఫీ చేస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'రణబాలి'ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. హాలీవుడ్ స్టార్ ఎంట్రీతో ఈ చిత్రం మీద అంచనాలు ఒక్కసారిగా స్కై హైకి చేరాయి.

## తమిళ పొలిటికల్ థ్రిల్లర్‌లో సునీల్..

తమిళ నటుడు ఆర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'అనంతన్ కాడు' నుంచి ఒక ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ తెలుగు నటుడు సునీల్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో సునీల్ 'సంపత్ రావు' అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ మేరకు ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నిర్మాణ సంస్థ శ్రీ గోకులం మూవీస్ తమ ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. జియెన్ కృష్ణకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్టయిన 'లూసిఫర్', 'ఎంపురాన్' చిత్రాలకు రచయితగా పనిచేసిన మురళీ గోపి ఈ సినిమాకు కథ అందించడం విశేషం. మినీ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ వినోద్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టైటిల్ టీజర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచింది. యాక్షన్ సన్నివేశాలతో పాటు, నేపథ్యంలో వినిపించే ఒక కవిత హీరో ఆర్య పాత్ర స్వభావాన్ని తెలియజేసేలా ఉంది. విధికి, కుట్రలకు భయపడని ఒక తిరుగుబాటు నాయకుడిగా ఆర్య పాత్ర ఉండబోతున్నట్లు టీజర్ సూచిస్తోంది. ఈ చిత్రంలో ఆర్య, సునీల్‌తో పాటు రెజీనా కసాండ్రా, నిఖిల విమల్, ఇంద్రాన్స్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, ఎస్ యువ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. భారీ తారాగణం, ప్రముఖ సాంకేతిక నిపుణులతో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు




## 'మా ఇంటి బంగారం' ప్రీ-రిలీజ్ వేడుకలో సమంత ఆసక్తికర వ్యాఖ్యలు

నటి, నిర్మాత సమంత రూత్ ప్రభు తన రాబోయే చిత్రం 'మా ఇంటి బంగారం' షూటింగ్ అనుభవాలను పంచుకున్నారు. ఈ సినిమాలో సంప్రదాయ చీరకట్టులో యాక్షన్ సన్నివేశాలు చేయడం తనకు ఎంతో సవాలుగా అనిపించిందని ఆమె తెలిపారు. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సమంత సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలను వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో జరిగిన ఈ వేడుకకు చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ చిత్రానికి బి.వి. నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. 2019లో వచ్చిన 'ఓ బేబీ' తర్వాత సమంత-నందిని రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ.. చీరకట్టులో ఉంటూనే తీవ్రమైన పోరాట సన్నివేశాల్లో నటించడం క్లిష్టమైన అనుభవమని పేర్కొన్నారు. ఈ చిత్రంలో గుల్షన్ దేవయ్య, దిగంత్, గౌతమి, శ్రీలక్ష్మి, శ్రీముఖి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు విశేష స్పందన లభించగా, అడ్వాన్స్ బుకింగ్స్ కూడా జోరుగా సాగుతున్నాయి. జూన్ 18న ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రీమియర్ షోలను ప్రదర్శించి, జూన్ 19న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా



# కర్ణాటకలో దారుణం

**- ఆస్పత్రిలోను భర్తకు విషం**

**(భారత శక్తి)** కర్ణాటకలోని బెళగావి జిల్లాలో జరిగిన ఒక మాజీ సైనికుడి మృతి కేసు సంచలనం సృష్టిస్తోంది. సాధారణ బైక్ ప్రమాదంగా భావించిన ఈ ఘటన రూ.2 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు కోసం భార్య, ఆమె ప్రియుడు కలిసి పన్నిన దారుణ హత్యగా పోలీసులు స్పష్టం చేశారు. ఈ కేసులో మృతుడి భార్య, ఆమె ప్రియుడితో పాటు వైద్యులు, ఫోరెన్సిక్ సిబ్బంది సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. మాజీ సైనికుడు సందీప్ మంజుర్కి మార్చి 13న బైక్‌పై నుంచి జారిపడి స్వల్పంగా గాయపడ్డారు. దీంతో అతని భార్య సుమ మంజుర్కి, మొదట హుక్కేరి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం ఘటప్రభలోని జేజీ ఆసుపత్రికి మార్పించింది. అయితే, మార్చి 15న సందీప్ గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బీఐఎంఎస్ ఆసుపత్రికి తరలించగా, ప్రాథమిక ఫోరెన్సిక్ నివేదికలో కూడా ఎలాంటి విష ప్రయోగం జరగలేదని, గుండెపోటు వల్లే మరణం సంభవించిందని పేర్కొన్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలు కాకపోవడం ఆరోగ్యంగా ఉన్న సందీప్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడంపై పోలీసులకు అనుమానం కలిగింది. ఈ క్రమంలో సుమ ప్రియుడుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పుండలీక్ దొంబర్ పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఈ కేసును కీలక మలుపు తిప్పింది. "ప్రమాదానికి గురైన వ్యక్తి అకస్మాత్తుగా ఎలా చనిపోయాడు?" అంటూ తనకు అంతా తెలిసినట్లుగా అతను పోస్ట్ పెట్టాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు కుట్ర మొత్తం బయటపడింది. పోలీసుల కథనం ప్రకారం సందీప్, పుండలీక్ గతంలో కలిసి హోటల్ వ్యాపారం చేశారు. ఈ క్రమంలోనే సందీప్ భార్య సుమతో పుండలీక్‌కు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇదే సమయంలో సందీప్ పేరు మీద మూడు వేర్వేరు కంపెనీల నుంచి సుమారు రూ.2 కోట్ల విలువైన ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నారు. ఆ డబ్బును కాజేయాలనే దురుద్దేశంతోనే ఈ హత్యకు పథకం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సుమ, పుండలీక్ కలిసి సెలైన్ బాటిల్ ద్వారా విషాన్ని, నిద్రమాత్రలను ఇచ్చి సందీప్‌ను హత్య చేశారు. అనంతరం ఈ హత్యను గుండెపోటుగా చిత్రీకరించేందుకు వైద్య, ఫోరెన్సిక్ సిబ్బందికి రూ.3 లక్షలకు పైగా లంచం ఇచ్చి నివేదికలను తారుమారు చేయించారు. నిందితుల నుంచి విషం సీసాలు, సిరంజిలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సందీప్ భార్య సుమ, ప్రియుడు పుండలీక్‌తో పాటు డాక్టర్ బసవరాజ్, ఎఫ్‌డీఏ అధికారి అశోక్, ఎఫ్ఎస్ఎల్ క్లర్క్ అప్పాసాహెబ్ సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు. ఇటీవల తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. అక్కడ కూడా భర్తను హత్య చేసి, రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి ఇన్సూరెన్స్ డబ్బు పొందాలని చూసిన భార్య, ఆమె ప్రియుడిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే

# బెజవాడలో చీపురు పట్టిన కేంద్రమంత్రి

**విజయవాడ (భారత శక్తి)** విజయవాడ వన్‌టౌన్‌లోని వాజ్‌పేయి పార్క్‌లో నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టి పార్క్ పరిసరాలను శుభ్రం చేసిన ఆయన.. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరిలతో కలిసి మొక్కలు నాటారు. అక్కడి వాకర్స్‌తో 'చాయ్ పే చర్చ' జరిపి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం, అభివృద్ధికి కేంద్రం సంపూర్ణంగా కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఇప్పటికే రూ. 15,000 కోట్లు కేటాయించామని, హడ్కో ద్వారా మరో రూ. 11,000 కోట్లు అందించామని వెల్లడించారు. అమరావతికి ప్రత్యేక రైల్వే లైన్‌తో పాటు అత్యుత్తమ రోడ్డు కనెక్టివిటీని పెంచుతున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ ఏకంగా 8 రెట్లు పెరిగిందని గుర్తుచేశారు.

# ఆహార భద్రత ప్రమాణాలు పాటించాలి

**- వినియోగదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొర్ర సీతారాం**



**అరకులోయ (భారత శక్తి)** అరకులోయ పట్టణం లో వినియోగదారుల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు సీతారాం మాట్లాడుతూ హోటల్లలో టిఫిన్ సెంటర్లలో ఆహార పదార్ధాలు నాణ్యత పాటించాలని సూచించారు ఆహార పదార్థాలు తయారీ నిలువ నమ్మకం నాణ్యత పాటించాలని ఫుడ్ సేఫ్టీ ప్రతి ఒక్క హోటల్ యాజమాన్యం లైసెన్స్ కలిగి ఉండాలని జిల్లా సమాఖ్య అధ్యక్షుడు కొర్రా సీతారం హెచ్చరించారు హోటల్లలో టిఫిన్ సెంటర్ లలో నాణ్యమైన భోజనం అందించాలని హోటల్ యజమానియాలకు కోరారు ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కమిటీ అధ్యక్షులు చెడ్డ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# 12 ఏళ్లలో ఎమ్మెల్యే చేయలేనిది..
# బీజేపీ కృషితో 4 కోట్ల స్కూల్ నిర్మాణం!

- మదీనాగూడా ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణానికి భూమిపూజ
- విర్టూసా ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధులతో ఆధునిక భవనం
- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్ పాల్గొనడం

**శేరిలింగంపల్లి: (భారత శక్తి)** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల పునర్నిర్మాణానికి మంగళవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. విర్టూసా (ఎతితీబిబీబజీ) ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, కంపెనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులను వినియోగించేందుకు ముందుకు వచ్చిన విర్టూసా ఫౌండేషన్‌ను అభినందించారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు కార్పొరేట్ సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "12 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే చేయలేని పనిని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో బీజేపీ నాయకుల కృషితో సాధించగలిగాం. బీజేపీ మాటలతో కాదు.. చేతలతో చేసి చూపించే పార్టీ. మదీనాగూడా పాఠశాల పునర్నిర్మాణం ఇందుకు నిదర్శనం" అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరిన్ని సంస్థలు సి.ఎస్.ఆర్ నిధులతో ముందుకు రావాలని ఆయన కోరారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు మదీనాగూడా పాఠశాలలో 10వ తరగతి వరకు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. దీనిపై స్పందించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయిని మహేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు కృష్ణ ఎద్దుల, వాసు, ఇందార్, పూజా, సుబ్బారావు, సురేష్ బాబు, అరుణ, కేవీ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జితేందర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, విజయేందర్, పద్మ, వినయ, బిందు, శ్రీనివాస్ యాదవ్, మనోజ్, ప్రసాద్ రెడ్డి, శ్రీశైలం కురుమ, పార్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ ఏంజెల ఆల్ఫ్రెడ్ సమీక్ష సమావేశం.

భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 16: రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ ఏంజెల ఆల్ఫ్రెడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, ఆరోగ్య సదుపాయాల మెరుగుదల, సిబ్బంది పనితీరు, రోగుల సేవల నిర్వహణ వంటి అనేక కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ప్రతి ఆరోగ్య కేంద్రం పనితీరును విడివిడిగా సమీక్షిస్తూ, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల సంఖ్య, వారికి అందిస్తున్న చికిత్స, అత్యవసర సేవల నిర్వహణ, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు స్థితి వంటి అంశాలపై వైద్యులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏంజెల ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన, సమయానుకూలమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు వంటి ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వర్గాలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. గర్భిణీల ఆరోగ్య పరీక్షలు, ప్రసూతి సేవలు, టీకాల కార్యక్రమాలు, పోషకాహార పర్యవేక్షణ వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని పేర్కొన్నారు. అలాగే క్షయవ్యాధి (టీబీ) నియంత్రణ కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అనుమానిత టీబీ రోగులకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన ప్రతి రోగిని నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. టీబీ రోగులకు చికిత్స పూర్తయ్యే వరకు నిక్షయ్ మిత్రల సహకారాన్ని ప్రోత్సహిస్తూ పోషకాహార మరియు సామాజిక మద్దతు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్ఎస్) ప్రమాణాల ప్రకారం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న లోపాలను గుర్తించి గ్యాప్ అనాలిసిస్ నిర్వహించాలని, మౌలిక సదుపాయాలు, మానవ వనరులు మరియు సేవల నాణ్యతలో ఉన్న లోటుపాట్లను త్వరితగతిన సరిదిద్దాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) స్క్రీనింగ్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు అర్హులైన ప్రతి వ్యక్తికి స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన చికిత్స మరియు ఫాలోఅప్ సేవలు అందించాలని పేర్కొన్నారు. సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, రోగుల వివరాల నమోదు వంటి అంశాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది ఆధార్ ఆధారిత హాజరు (ఆధార్ బేస్డ్ అటెండన్స్ ) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేసి, హాజరు నమోదును ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు అనుకూల వాతావరణం కల్పించాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో జ్వరాల సర్వేలు నిర్వహిస్తూ అనుమానిత కేసులను వెంటనే గుర్తించి తగిన చికిత్స అందించాలని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని, అవసరమైన మందులు మరియు వైద్య సామగ్రి నిల్వలను సమృద్ధిగా ఉంచాలని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగం, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ, దోమల నివారణ చర్యలు, వ్యాధుల లక్షణాలు మరియు నివారణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామ సభలు,




ఆరోగ్య శిబిరాలు, అవగాహన ర్యాలీలు, పాఠశాల కార్యక్రమాల ద్వారా ఆరోగ్య సందేశాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ ఏంజెల ఆల్ఫ్రెడ్ పేర్కొన్నారు. ఆరోగ్య సేవల అందుబాటును పెంచడంతో పాటు ప్రజలలో ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి వైద్యుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని డాక్టర్ ఏంజెల ఆల్ఫ్రెడ్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ పవిత్ర. డిప్యూటీ డి ఎం ,,ఁ ఎచ్‌ఓ , డాక్టర్ యల్. నాగేందేర్ బాబు డిప్యూటీ డి ఎం ,,ఁ హెచ్ ఓ , డాక్టర్ సంపత్ కుమార్ డిఐఓ , డాక్టర్ రామకృష్ణ పిఓ ఎన్సీడీ మరియు డాక్టర్. వేణుగోపాల్ రెడ్డి పిఓ టీబీ , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు, కార్యక్రమ నిర్వాహకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యంగా కదిలితేనే వరద ముప్పునకు శాశ్వత పరిష్కారం

**- చెరువుల ఇన్‌లెట్లు, ఔట్‌లెట్ల విస్తరణే కీలకం**

**- ఉన్నతాధికారుల బృందం పర్యటనలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి**

హైదరాబాద్, జూన్ 16 : భారత శక్తి నగరంలో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో, కలసికట్టుగా పనిచేయాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం నుంచి నగరంలోని ప్రధాన వరద ముంపు ప్రాంతాలలో ఉన్నతాధికారుల బృందం విస్తృతంగా పర్యటించింది. ఈ బృందంలో డీజీపీ సీవీ ఆనంద్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సీఎంసీ కమిషనర్ సృజన, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిలతో పాటు ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ శాఖల ఇంజనీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**- మల్కం చెరువులో పూడిక సమస్య**

అధికారుల బృందం మొదటగా రాయదుర్గంలోని మల్కం చెరువును సందర్శించి, వరదకు గల కారణాలపై సమీక్ష నిర్వహించింది. చెరువులో వరద నీటిమట్టాన్ని తగ్గిస్తే ముంపు సమస్య చాలా వరకు తప్పుతుందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. చెరువు నిండా నీరు ఉండటం వల్ల ఇన్‌లెట్ల వద్ద







ఇన్‌లెట్ల గుండా వచ్చే వరద నీరు సాఫీగా లోపలికి చేరడం లేదని గుర్తించారు. మురుగునీరు మాత్రమే ఎస్టీపీ (ఞూ)లకు వెళ్లేలా, వరద నీరు నేరుగా చెరువులోకి కలిసేలా సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రహించారు. వెంటనే చెరువు ఔట్‌లెట్లను విస్తరించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. విఠల్‌రావు నగర్‌లో ఇటీవల ఎస్ఎన్‌డీపీ (ాచీణూ) ఆధ్వర్యంలో అందుబాటులోకి తెచ్చిన వరద కాలువకు నీరు చేరక మునిగిపోయిన ప్రాంతాలను కూడా పరిశీలించారు.

**- మొండికుంట, జూబ్లీ గార్డెన్స్ లో పనుల పరిశీలన**

కొండాపూర్ సంతోష్ దాబా సమీపంలోని వరద కాలువల్లో జరుగుతున్న పూడికతీత పనులను బృందం తనిఖీ చేసింది. మొండికుంటకు వరద నీరు సాఫీగా వెళ్లే పరిస్థితి లేకపోవడంతో.. జూబ్లీ గార్డెన్స్‌లో స్లాబులు తొలగించి హైడ్రా చేపట్టిన పూడికతీత పనులను సుదర్శన్‌రెడ్డి, ఇతర అధికారులు పరిశీలించారు.

**- గుర్నాథ్ చెరువుకు మార్గం సుగమం**

మియాపూర్‌లోని గుర్నాథ్ చెరువు ఇన్‌లెట్లను అధికారులు పరిశీలించారు. అక్కడ ఇన్‌లెట్ కాలువను ఆక్రమించి అపార్ట్‌మెంట్ నివాసితులు ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు వరద కాలువలను మూసివేసిన తీరును అధికారులు గమనించారు. హైడ్రా ఇప్పటికే ఆ ప్రహరీలను తొలగించి, లారీల కొద్దీ పూడికను వెలికితీసి వరద కాలువలను పునరుద్ధరించిన పనులను బృందం పరిశీలించింది. చెరువుల ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సక్రమంగా ఉంటేనే వరద ముప్పును నివారించగలమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

**- కఠిన చర్యలకు డీజీపీ ఆదేశం**

చందానగర్‌లోని గంగారం చెరువు ఇన్‌లెట్లు పూడిపోవడం వల్ల ప్రధాన రహదారి వరద నీటిలో మునుగుతోందని స్థానిక అధికారులు బృందం దృష్టికి తెచ్చారు. రహదారిపై ఉన్న కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో పనులకు ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వెనకాడకుండా పోలీస్ సహకారం తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులకు సూచించారు. రహదారులపై వరద నీరు నిలిస్తే తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, అన్ని విభాగాలు సమన్వయంతో వరద కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

**- దుర్గం చెరువు వద్ద ప్రణాళిక లోపాలు**

మాధాపూర్‌లోని దుర్గం చెరువు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లను అధికారులు పరిశీలించారు. చెరువులో నీరు పోటెత్తడం వల్ల భారీగా పూడిక పేరుకుపోయిందని, దీనివల్ల వరద నీరు ధారాళంగా లోపలికి వెళ్లే అవకాశం లేకుండా పోతోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరించారు. అనంతరం ఖాజాగూడ చెరువు ఇన్‌లెట్ల వద్ద జరుగుతున్న పూడికతీత పనులను, నీరు సజావుగా సాగేలా కాలువ విస్తరణ పనులను బృందం పరిశీలించింది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9550336688,94405 08078 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy,Executive Editor: M.Venugopal Reddy